# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 334 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, గురువారం.03.04.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## నేడు లోక్‌సభ ముందుకు వక్ఫ్‌బిల్లు!




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 2

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అధ్యక్షతన మంగళవారం బీఏసీ సమావేశం జరిగింది. వక్ఫ్ బిల్లుపై అధికార, ప్రతిపక్షాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. వక్ఫ్ బిల్లుపై చర్చలో పాల్గొనడకుండా తప్పించుకోవడానికి ప్రతిపక్షాలు వాకౌట్‌ను ఓ సాకుగా చెబుతున్నారని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించారు. బుధవారం వక్ఫ్ బిల్లుపై చర్చించడానికి కేంద్రం 8 గంటల సమయం ఇచ్చింది. ఇవాళ లోక్‌సభ ముందుకు వక్ఫ్‌బిల్లు రానున్నట్లు తెలుస్తోంది...

## కేంద్రం లో ని మోదీ బీజేపీ ప్రభుత్వం ప్రతి రేషన్ కార్డు దారునికి ఇస్తున్న సన్న బియ్యం పథకం




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 2

తెలంగాణా లో అమలు చేసారు,,, ప్రతి మనిషికి నెలకు 6 కేజీల చొప్పున అందించే ఈ బియ్యం లో 5 కేజీలు కేంద్రం వాట,, 1 కేజీ రాష్ట్ర ప్రభుత్వం వాట. దాదాపు 6,7 ఏళ్లుగా ఈ ఉచిత బియ్యం ఇస్తుంది కేంద్ర ప్రభుత్వం.. దేశం లో ని 81 కోట్ల మంది అర్హులకు బియ్యం ఇవ్వడానికి సంవత్సరానికి 2 లక్షల కోట్లు ఖర్చు చేస్తుంది కేంద్రం...మొత్తం పదేళ్ల కాలానికి దాదాపు ఈ ఒక్క పథకానికే 20 లక్షల కోట్లు ఖర్చు చేస్తుంది కేంద్రం... అయినా సిగ్గులేకుండా కేంద్రం ఎం ఇచ్చింది అని అబద్దాలు ప్రచారం చేస్తారు దొంగ రాజకీయ నాయకులు అన్ని రాష్ట్రాల్లో...ప్రజలు మారాలి దద్దమ్మ లా ఉండకండి అన్ని తెలుసుకోండి ఎవరు ఎం చేస్తున్నారో.

## కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిపై ప్రతిపక్షాలు, విద్యార్థుల ఆందోళనలు




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 2

గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిపై ప్రతిపక్షా లు విద్యార్థుల ఆందోళనలు నేపథ్యంలో మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్షించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కోదండరామ్, ప్రొఫెసర్ హరగోపాల్, పర్యావరణవేత్త నర్సింహారెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అధికారులు తదితరులు సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివాదానికి కారణమైన భూమిపై కూలంకషంగా చర్చ జరిగింది. అటు ప్రభుత్వం, ఇటు హెచ్‌సీయూ అధికారులు భూమికి సంబంధించి తమ వద్ద ఉన్న రికార్డులు, పత్రాల ఆధారంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆ భూమిపై పూర్తి హక్కులు తమకే ఉన్నాయని ప్రభుత్వం వాదనలు వినిపించింది. అక్కడ అభివృద్ధి పనులు చేపడితే ఉద్యోగ కల్పనకు పెద్దఎత్తున అవకాశాలు ఉంటాయని స్పష్టం చేసినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. మరోవైపు, అడవి అనగల అన్ని అర్హతలు ఆ ప్రాంతానికి ఉన్నాయని, ప్రస్తుతం ఉన్నట్లుగానే ఆ స్థలాన్ని ఉండనివ్వాలని హెచ్‌సీయూ అధికారులు, పర్యావరణవేత్తలు ప్రభుత్వానికి సూచించారు. అయితే, భూమిపై పూర్తి హక్కులు తమకే ఉన్నాయనే విషయాన్ని స్పష్టం చేసిన ప్రభుత్వం.. తమ అభీష్టం మేరకే ముందుకు వెళతామన్న విషయమై ఎలాంటి స్పష్టమైన నిర్ణయం వెలువర్చలేదు. అన్ని అంశాల్ని పరిగణనలోకి తీసుకుని తదుపరి అడుగు వేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత రెండు రోజులుగా ఈ భూమికి సంబంధించి ఆందోళనలు, ప్రతిపక్షాల విమర్శల నేపథ్యంలో ఈ సమావేశం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. సమావేశంలో చర్చించిన అంశాల ఆధారంగా ప్రభుత్వం తదుపరి చర్యలు చేపట్టనుంది.

## ఆర్బిఐ (ఆర్.బి.ఐ) డిప్యూటీ గవర్నర్ గా పూనమ్ గుప్తా నియామకం




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 2

ప్రపంచ బ్యాంకు మాజీ ఆర్థికవేత్త పూనమ్ గుప్తాను డిప్యూటీ గవర్నర్‌గా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బుధవారం నియమించింది. గుప్తా ఈ పదవిలో మూడేళ్ల పాటు ఉంటారు. గుప్తా ప్రస్తుతం ఎన్ సి ఏ ఈ ఆర్ (నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రీసెర్చ్) డైరెక్టర్ జనరల్‌గా పనిచేస్తున్నారు. గుప్తా ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలిలో సభ్యురాలు. దీంతోపాటు 16వ ఆర్థిక సంఘం సలహా మండలి కన్వీనర్‌గా పనిచేస్తున్నారు. పూనమ్ అమెరికాలోని మేరీల్యాండ్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్థిక శాస్త్రంలో పి హెచ్.డి మాస్టర్స్ డిగ్రీలను పొందారు. అంతే కాకుండా ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుంచి ఆర్థిక శాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీ సంపాదించారు. 1998లో అంతర్జాతీయ ఆర్థిక శాస్త్రంలో ఆమె డాక్టరేట్ పరిశోధనకు ఈ .ఎక్స్.ఐ ఎం బ్యాంక్ అవార్డును కూడా అందుకున్నారు. ప్రస్తుతం, నలుగురు ఆర్.బి.ఐ డిప్యూటీ గవర్నర్‌లు ఉండగా, వారిలో పూనమ్ గుప్తా, స్వామినాథన్ జె టి రబీ శంకర్, ఎం రాజేశ్వర్ రావు కలరు.

## టీటీడీపై సమీక్ష చేసిన సీఎం చంద్రబాబు



తిరుమల నివాస్ న్యూస్ ఏప్రిల్ 2

తిరుమల తిరుపతి దేవస్థానంపై సీఎం చంద్రబాబు నాయుడు ఈరోజు సచివాయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యాలు మెరుగుపరిచేందుకు గత 9 నెలల కాలంలో తీసుకున్న చర్యలపై టీటీడీ ప్రజెంటేషన్ ఇచ్చింది. పెరుగుతున్న భక్తుల రద్దీ నేపథ్యంలో భవిష్యత్‌లో చేపట్టే చర్యలపై టీటీడీ పెద్దలతో సీఎం సమీక్ష జరిపారు. టీటీడీ దర్శనాలు, వసతితో పాటు వివిధ సేవలపై భక్తుల నుంచి సేకరించిన అభిప్రాయాలపైనా చర్చించారు. బ్రహ్మోత్సవాలు, రథసప్తమి, వైకుంఠ ఏకాదశి వంటి ప్రత్యేక సమాయాలతో పాటు.. సాధారణ రోజుల్లో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వారి అభిప్రాయాలపైనా చర్చకు వచ్చింది. ఈ సమావేశానికి దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామ్ నారాయణ రెడ్డి, టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు, ఈవో జె.శ్యామలరావు, అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి, చీఫ్ విజిలెన్స్ అధికారి, తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, టీటీడీ అధికారులు హాజరయ్యారు.

## లైంగిక దాడికి పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు మంత్రి సీతక్క



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 2

మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క లైంగిక దాడి ఘటనపై తీవ్రంగా స్పందించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. నాగర్ కర్నూలు జిల్లా, ఊరు కొండ పేట మరియు హైదరాబాద్ లైంగిక దాడుల నిందితులను కఠినంగా శిక్షిస్తామని అన్నారు. లైంగిక దాడులతో సంబంధం ఉన్న నిందితులందరినీ గంటల వ్యవధిలోనే అరెస్టు చేసినట్లు తెలిపారు. బాధితులకు అండగా నిలిచి, తెలంగాణ ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సఖి సెంటర్ సంరక్షణలో బాధితులను సంరక్షిస్తున్నామని అన్నారు. వారి బాగోగులు అన్నింటిని ప్రభుత్వమే చూసుకుంటుందని అన్నారు. లైంగిక దాడి ఘటనలను ఉపేక్షించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులకు చట్టపరంగా కఠిన శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకుంటామ్మన్నారు. లైంగిక దాడి ఘటన కు మత్తు పదార్థాలూ కారణమై ఉండొచ్చని అన్నారు. మత్తు పదార్థాల కట్టడి కోసం మా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. పోలీస్ శాఖ సహకారంతో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## నేడు సుప్రీంకోర్టులో పార్టీ ఫిరాయింపులఎమ్మెల్యేల కేసు విచారణ



హైదరాబాద్ నిబాస్ న్యూస్ ఏప్రిల్ 02

నేడు సుప్రీంకోర్టులో తెలంగాణ ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసు విచారణ జరగనుంది. విచారణ జరపనున్న జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ ల ధర్మాసనం విచారణ చేపట్టనుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పాడి కౌశిక్ రెడ్డి, ఇతరులు దాఖలు చేసిన పిటిషన్ల పై వాదనలు పూర్తయ్యాయి. ఈరోజు స్పీకర్ అసెంబ్లీ సెక్రటరీ, ఫిరాయించిన ఎమ్మెల్యేలు తమ వాద నలు వినిపించనున్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఏడాది దాటినా స్పీకర్ చర్యలు తీసుకోలేదు అని బిఆర్ఎస్ వాదిస్తుంది. బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్, లోక్ సభ ఎన్నికల్లో ఎంపీగా కాంగ్రెస్ నుంచి పోటీ చేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి లోక్ సభకు పోటీ చేసి ఎంపీగా ఓడిపోయి ఇప్పుడు ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. స్పీకర్ అనర్హత చట్టాన్ని అమలు చేయాలని, కోర్టులు ఎందుకు కోరవద్దని టిఆర్ఎస్ వాదిస్తుంది, ఇప్పటికే ఫిరాయింపుల కేసులు స్పీకర్ తరపున అసెంబ్లీ సెక్రటరీ కౌంటర్ దాఖలు చేసింది..

## కెసిఆర్ 15000 ఎకరాలలో కేసీఆర్ సభ ఇక కాంగ్రెస్ కు చుక్కలే

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 2

కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి దిమ్మతిరిగే షాక్ ఇచ్చేందుకు కెసిఆర్ సిద్ధమవుతున్నారు. దాదాపు ఏడాదిన్నర కాలం పాటు ఫామ్ హౌస్ లోనే గడిపిన కేసీఆర్ అతి త్వరలోనే జనాల్లోకి రాబోతున్నారు. గులాబీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజే ముహూర్తం పెట్టుకున్నారు కేసీఆర్. ఏప్రిల్ 27 అంటే ఈనెల 27వ తేదీన రంగంలోకి దిగబోతున్నారు కేసీఆర్. ఇందులో భాగంగానే ఎర్రవెల్లి లోని ఫామ్ హౌస్ లో.. గులాబీ పార్టీ నేతలతో కీలక సమావేశం నిర్వహించారు కల్వకుంట్ల చంద్రశేఖర రావు. వరంగల్లో భారీ బహిరంగ సభ నిర్వహించడం పైన చర్చించారు కేసీఆర్. దాదాపు 15 వేల ఎకరాలలో ఈ సభ నిర్వహించబోతున్నట్లు సమాచారం అందుతోంది. దీనికోసం దాదాపు 5 నుంచి 10 లక్షల మంది వస్తారని కూడా అంచనా వేస్తున్నారు. రజతోత్సవ మహాసభ పేరుతో ఈ బహిరంగ సభను నిర్వహిస్తున్నారు. ఈ సభ నుంచే కాంగ్రెస్ పై పోరాటం చేసేందుకు నేరుగా కల్వకుంట్ల చంద్రశేఖర రావు బరిలోకి దిగుతారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు జరిగాయి. 27వ తేదీ నుంచి ఇక కాంగ్రెస్ పార్టీకి చుక్కలు చూపించడం ఖాయమని గులాబీ పార్టీ నేతలు కూడా చెబుతున్నారు.కెసిఆర్ 15000 ఎకరాలలో కేసీఆర్ సభ.. ఇక కాంగ్రెస్ కు చుక్కలే కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి దిమ్మతిరిగే షాక్ ఇచ్చేందుకు కెసిఆర్ సిద్ధమవుతున్నారు. దాదాపు ఏడాదిన్నర కాలం పాటు ఫామ్ హౌస్ లోనే గడిపిన కేసీఆర్ అతి త్వరలోనే జనాల్లోకి రాబోతున్నారు.



గులాబీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజే ముహూర్తం పెట్టుకున్నారు కేసీఆర్


ఏప్రిల్ 27 అంటే ఈనెల 27వ తేదీన రంగంలోకి దిగబోతున్నారు కేసీఆర్. ఇందులో భాగంగానే ఎర్రవెల్లి లోని ఫామ్ హౌస్ లో.. గులాబీ పార్టీ నేతలతో కీలక సమావేశం నిర్వహించారు కల్వకుంట్ల చంద్రశేఖర రావు. వరంగల్లో భారీ బహిరంగ సభ నిర్వహించడం పైన చర్చించారు కేసీఆర్. దాదాపు 15 వేల ఎకరాలలో ఈ సభ నిర్వహించబోతున్నట్లు సమాచారం అందుతోంది. దీనికోసం దాదాపు 5 నుంచి 10 లక్షల మంది వస్తారని కూడా అంచనా వేస్తున్నారు. రజతోత్సవ మహాసభ పేరుతో ఈ బహిరంగ సభను నిర్వహిస్తున్నారు. ఈ సభ నుంచే కాంగ్రెస్ పై పోరాటం చేసేందుకు నేరుగా కల్వకుంట్ల చంద్రశేఖర రావు బరిలోకి దిగుతారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు జరిగాయి. 27వ తేదీ నుంచి ఇక కాంగ్రెస్ పార్టీకి చుక్కలు చూపించడం ఖాయమని గులాబీ పార్టీ నేతలు కూడా చెబుతున్నారు.


## కళ్లలో కన్నీళ్లే మిగిలాయ్ ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేకేసీఆర్

హైదరాబాద్ నివాస్ న్యూస్

ఏప్రిల్ 2 హైదరాబాద్కాంగ్రెస్ పాలన అంటేనే వింతైన పాలన అని రాష్ట్రంలో మార్పు కోరుకున్న రైతుల కళ్లలో కన్నీళ్లే మిగిలాయని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని.. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజానీకానికి మనోధైర్యం ఇచ్చే విధంగా బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఉండాలని అన్నారు. వరంగల్ బహిరంగ సభ తర్వాత గ్రామ స్థాయి నుంచి రాష్ట్రా స్థాయి వరకు పార్టీ కమిటీలు వేసి.. ఆ తర్వాత శిక్షణ తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు.




మంగళవారం (ఏప్రిల్ 1) ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో కేసీఆర్ భేటీ అయ్యారు. ఏప్రిల్ 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లపై నేతలకు దిశానిర్దేశం చేశారు. బుధవారం (ఏప్రిల్ 2) మధ్యాహ్నం ఒంటి గంటకు ఎల్కతుర్తిలో సభ ప్రాంగణానికి భూమి పూజ చేయాలని సూచించారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం తెలంగాణ ప్రజలు ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారని.. ప్రజలు స్వచ్ఛందంగా బహిరంగ సభకు తరలివస్తారని అన్నారు. సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని నేతలను ఆదేశించారు.

## ఘనంగా.నేషనల్ ఈఎంటి డే వేడుకలు




**నివాస్.న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా : దేశవ్యాప్తంగా ఏప్రిల్ 2న "నేషనల్ ఈఎంటి డే " కేంద్ర ప్రభుత్వం నిర్వహించడం జరుగుతుంది. అత్యవసర సమయంలో అంబులెన్స్ లో పనిచేస్తున్న ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ లు ప్రమాద బాధితులని హాస్పిటల్ చేర్చేలోపు అంబులెన్స్ గోల్డెన్ అవర్స్ లోనే ప్రమాద బాధితుడికి ప్రథమ చికిత్స చేస్తూ, ఎన్నెన్నో విలువను క్షతగాత్రుల ప్రాణాలు కాపాడుతున్నందుకు గాను ప్రభుత్వం ఈ వేడుకలు ప్రతి సంవత్సరం ఏప్రిల్ రెండవ తేదీన నిర్వహిస్తుంది ప్రధానంగా ఈఎంటి లు గర్భిణీ స్త్రీలు, పాముకాటు బాధితులు, రోడ్డు ప్రమాద బాధితులు, అత్యవసర మెడికల్ ఎమర్జెన్సీ ఉన్న ఒక్క ఫోన్ కాల్ తో 24 గంటలు అందుబాటులో ఉంది ఉండి వారి యొక్క విలువైన ప్రాణాలు కాపాడడంలో వీరి పాత్ర ఎంతగానో ఉందని అలాగే మీరు చేస్తున్న సేవలను గుర్తింపు గుర్తింపుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం అధికారి రవికుమార్ మరియు నారాయణపేట జిల్లా సూపర్వైజర్ రాఘవేంద్ర నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈఎంటి డి డే.ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంబులెన్స్ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రజా ప్రభుత్వంలో సన్న బియ్యం.పంపిణీ పేదలకు వరం



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూర్ మండలం.తెలంగాణ ప్రభుత్వం ద్వారా తెల్ల రేషన్ కార్డు దారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవ0, మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మాగనూర్ మండల కేంద్రంలోని తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం వేసి పంపిణీ ప్రారంభించడం జరిగినది, కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద్ గౌడ్ సీనియర్ నాయకులు. ముష్టి లక్ష్మన్న. ఉజ్జెలి కృష్ణయ్య. ఏ ఎమ్ సి డైరెక్టర్ శంకర్ లింగం. రాములు. శివరామారెడ్డి. గాదె నర్సింహారెడ్డి వేణు.ఎమ్ ఆర్ ఓ సురేష్. ఆర్ ఐ శ్రీశైలం. సర్పంచ్ పెద్దింటి రాజు మాగనూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దండు ఆనంద్. టప్ప రమేష్. పుంజనూరు రాజు బొంబాయి రాహుల్ వివిధ పార్టీ నాయకులు సిపిఎం భరత్ నర్సింహా మరియు మధుసూదన్ రెడ్డి గ్రామస్తులు పత్రిక విలేకరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## పెండింగ్ చలాన్లు చెల్లించకపోతే లైసెన్స్ రద్దు?



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 02**

కొత్త ఆర్థిక సంవత్సరం అమలులోకి వచ్చిన నేప థ్యంలో పెండింగ్ ఈ-చలా న్లు ఉన్న వాహన దారులకు ప్రభుత్వం హెచ్చరికలు జారీచేసింది. తమపై ఉన్న పెండింగ్ జరిమానాలను మూడు నెలల్లో చెల్లించని వారి డ్రైవింగ్ లెసెన్సులు రద్దు అవుతాయని, స్పష్టంచేసింది. దీనికి అదనంగా ఒక ఆర్థిక సంవత్సరంలో మూడు సార్లు ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమిస్తే డ్రైవింగ్ లైసెన్సు కనిష్ఠంగా మూడు నెలలపాటు సస్పెన్షన్‌కు గురవుతుంది. ప్రస్తుతం 40 శాతం మాత్రమే ఉన్న ఈ-చలాన్ రికవరీ రేటును పెంచాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం ఈ కఠిన చర్యలను తీసుకువచ్చింది. ఏప్రిల్ 1 నుంచి ఈ కొత్త నిబంధనలు దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చాయి. చెల్లించని ఈ-చలాన్లను వాహన ఇన్సూరెన్సు ప్రీమియంలకు అనుసంధానం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఉదాహరణకు గత ఆర్థిక సంవత్సరంలో కనిష్ఠంగా రెండు పెండింగ్ జరిమా నాలు ఉన్న డ్రైవర్.. వాహన ఇన్సూరెన్సును ఎక్కువ మొత్తంలో చెల్లించాల్సి ఉంటుంది. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘనలను మరింత సమర్థంగా పసిగట్టేందుకు మోటారు వాహనాల చట్టంలోని 136ఏ సెక్షన్ కింద ఆధునిక టెక్నాలజీని అధికారులు ఉపయోగించు కోనున్నారు. ఇందులో సీసీటీవీ కెమెరాలు, స్పీడ్ గన్లు, బాడీ-వార్మ్ కెమెరాలు, ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ గుర్తించే వ్యవస్థలు వంటివి ఉన్నాయి. తాజా నిబంధనల ప్రకారం మూడు నెలలలోపు తమ ట్రాఫిక్ ఇ-చలాన్ జరిమా నా చెల్లించని వారు త్వరలో డ్రైవింగ్ లైసెన్స్ రద్దుచేసే అవకాశం ఉంది. అంతేకాకుండా ఒక ఆర్థిక సంవత్సరంలో మూడు చలాన్లు సిగ్నల్ జంపింగ్ లేదా ర్యాష్ డ్రైవింగ్ పడినా కనీసం మూడు నెలల పాటు లైసెన్స్ సస్పెండ్ అవుతుంది. సెంట్రల్ మోటార్ వెహికల్స్ యాక్ట్ ప్రకారం ఎలక్ట్రానిక్ పర్యవేక్షణను అమలు చేయాలని దేశంలోని 23 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఇటీవల సుప్రీం కోర్టు ఆదేశాలు జారీచేసిం ది. ట్రాఫిక్ నిర్వహణ కోసం అధునాతన టెక్నాలజీలను ఉపయోగించాలని... ఈ చట్టంలోని సెక్షన్ 136 చెబుతుంది. స్పీడ్ ట్రాకింగ్, సీసీటీవీ కెమెరాలు, స్పీడ్ గన్స్, బాడీ వార్న్ కెమెరా లు, ఆటోమేటిక్ నెంబరు ప్లేట్ గుర్తింపు వ్యవస్థ వంటివి ఏర్పాటు చేయాలి. దీనివల్ల ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించిన వారిని గుర్తించడం సులభం అవుతుంది.

## మండుటెండలో బాటసారులకు దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రం: గొల్లపూడి ప్రకాష్ రావు

### నానమ్మ చారిటబుల్ ట్రస్ట్ (క్రీ.శే గొల్లపూడి వెంకట సుబ్బమ్మ జ్ఞాపకార్థం) త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థలు చలి వేంద్రం ఏర్పాటు

**నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి**



ఉమ్మడి లక్ష్మీదేవిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో చలివేంద్రం ప్రారంభించిన త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల ఫౌండర్ గొల్లపూడి ప్రకాష్ రావు.మానవసేవయే మాధవసేవ అనే నినాదంతో సమాజ సేవలో ముందుండే త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల ఆధ్వర్యంలో బుధవారం నానమ్మ చారిటబుల్ ట్రస్ట్ (క్రీ శే గొల్లపూడి వెంకటసుబ్బమ్మ జ్ఞాపకార్థం) మండుటెండలో బాటసారులకు దాహార్తిని తీర్చేందుకు లక్ష్మీదేవిపల్లి ఏరియాలో డైమండ్ సిమెంట్ షాప్ ప్రక్కన చలివేంద్రం ప్రారంభించిన గొల్లపూడి ప్రకాష్ రావు.ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్,రాజ్యలక్ష్మి మోటార్స్ నూతక్కి సురేష్, కాట్రగడ్డ మురళి,ఆత్మ కమిటి డైరెక్టర్ శేషాద్రి వినోద్, వీరపనేని రామకృష్ణ,ఎలినేని శ్రీకాంత్, హనుమంత రావు, సూరపునేని వెంకటకృష్ణారావు, స్కూల్ ప్రిన్సిపల్ సురేష్, శ్రీనివాసు సింగ్ మరియు మాజీ సర్పంచులు తాటి పద్మ భూక్య పద్మ తాడురి రజాక్ వశ్యా నాయక్ మరియు మాజీ ఎంపిటిసిలు పూణెం శ్రీను తేజవత్ భద్రమ్మ,మాజీ వార్డు సభ్యులు పొదిలి వెంకటా చలం,నక్క మధు,సుధాకర్, సురేష్,మరియు సిమెంట్ షాప్ డైమండ్ రావు,తాళ్లపల్లి రాజు గౌడ్,డాక్టర్ ఆనంద్,సృజిత్ రాజు,సన్నాయిల వెంకటేష్, సుధాకర్ (టెంట్ హౌస్), ఎలక్ట్రిషన్ నరసింహారావు, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కసాయిగా మారిన 'కన్నతల్లి'

- -అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నారని ముగ్గురు పిల్లల్ని ఊపిరాడకుండా చేసి చంపిన కన్నా తల్లి
- -పోలీసుల అదుపులో హంతకురాలు రజిత ఏ లావణ్య, ప్రియుడు సూరు శివ కుమార్
- -వివరాలు వెల్లడించిన: జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపియస్

**అమీన్పూర్: ఏప్రిల్ 2 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**




బుధవారం రోజు సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపియస్. మాట్లాడారు. రజిత ఏ లావణ్య అనే మహిళకు ఇంటర్మీడియట్ 2వ సంవత్సరం చదువుతున్న సమయం (2013) లో తనకన్నా వయస్సులో 20 సంవత్సరాలు పెద్ద వాడైన అవురిచింతల చెన్నయ్య తండ్రి లేట్ రామయ్యతో వివాహ జరిగింది. వీరికి ముగ్గురు (1. A. సాయి కృష్ణ, వయస్సు: 12 సం,లు, 2.A. మధుప్రియ, వయస్సు: 10 సం,లు, 3.A. గౌతమ్, వయస్సు: 8 సం,లు) పిల్లల సంతానం కలదు. వీరి స్వస్థలం మెధక్ పల్లి గ్రామం, తలకొండపల్లి మండల్, రంగారెడ్డి జిల్లా. గత 3-సంవత్సరాల క్రితం అమీన్పూర్ గ్రామం, బీరంగూధ, రాఘవేంద్ర కాలనీలో నివాసం ఉంటూ చెన్నయ్య వాటర్ ట్యాంకర్ డ్రైవర్ గా, రజిత ఏ లావణ్య ప్రైవేట్ స్కూల్ టీచర్ గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. సుమారు 6 నెలల క్రితం రజిత ఏ లావణ్య 10వ తరగతి క్లాస్మేట్స్ అందరూ కలిసి గెట్ టుగెదర్ పార్టీ జరుపుకుందామని ప్లాన్ చేసుకుంటున్న సమయంలో తన 10వ తరగతి క్లాస్ మేట్ అయిన శివతో స్నేహం మరితగా ఏర్పడింది. రోజు చాటింగ్, కాల్స్, వీడియో కాల్స్ మాట్లాడేవారు. చాలా సార్లు శారీరకంగా కూడా కలవడం జరిగింది. రజిత ఏ లావణ్యకు, చెన్నయ్యకు ఎక్కువ ఏజ్ గ్యాప్ ఉండడం వల్ల మొదటి నుండే రజితకు చెన్నయ్య అంటే ఇష్టం ఉండేధి కాదు. తరచూ గొడవలు పడేవారు. శివ కలిసినప్పటి నుండి రజిత జీవితం ఆనందంగా ఉందని, శివకు పెళ్లి కాకపోవడంతో ఎలాగైనా అతన్ని పెళ్లి చేసుకుని జీవితాంతం సుఖంగా ఉండాలని అనుకొని, పెళ్లి చేసుకోమని శివను ఆడగగా ఒకవేళ రజితకు పెళ్లి కాకపోయి ఉంటే, పిల్లలు లేకుంటే ఉంటే ఒంటరిగా తనతో వస్తా అంటే ఖచ్చితంతా పెళ్లి చేసుకుంటా అని చెప్పడంతో, శివ ను పెళ్లి చేసుకోవాలంటే పిల్లల అడ్డు తొలగించుకోవాల్సిందే అని నిర్ణయించుకొని, తేదీ: 27.03.2025 సాయంత్రం 6: గంటలకు పిల్లలను చంపేస్తాను అని శివకు తో చెప్పింది. ఆ పనిని త్వరగా పూర్తి చేయమని అనడంతో.. అదే రోజు రాత్రి తన భర్త భోజనం చేసి రాత్రి 10.00 గంటలకి ట్యాంకర్ తీసుకొని చందానగర్ వెళ్ళగా అదే మంచి సమయం అని భావించి, మొదటగా పెద్ద కొడుకు సాయికృష్ణ ను, కూతురు మధుప్రియ ఆతర్వాత చిన్న కొడుకుని గౌతమ్ ను ఇలా ముగ్గురిని ఒకరి తరువాత ఒకరిని ముక్కు, మూతిపై టవల్ వేసి, చేతితో గట్టిగా అధిమి పట్టుకొని, ఊపిరాడకుండా చేసి, చంపివేసినట్లు విచారణలో తేలింది. ఏ-1, ఏ-2 లు కుట్ర పన్ని పిల్లల్ని అడ్డు తొలగించుకోవాలని ఏ-2 ప్రొత్సహించగా ఏ-1 అత్యంత కిరాతకంగా ముగ్గురు పిల్లలను ఊపిరాడకుండా చేసి చంపివేసిందని, నిందితులిద్దరిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని, రిమాండుకు తరలించడం జరుగుతుంది అన్నారు. ఈ ప్రెస్ మీట్ నందు పటాన్ చెర్వు డియస్పీ రవీందర్ రెడ్డి, అమీన్పూర్ ఇన్స్పెక్టర్ నరేష్, పటాన్చెర్వు డిఐ రాజు ఇన్స్పెక్టర్, అమీన్పూర్ ఎస్ఐలు సోమేశ్వరి తదితరులు ఉన్నారు.

## సామాన్యులకు అందనంత ఎత్తులో పసిడి అందుకోలేమా?

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 02**

బంగారం ధరలు పైపైకి వెళ్తున్నాయి. సామాన్య లకు అందనంత ఎత్తులో బంగారం ధరలు రోజు రోజుకు పెరిగిపోతున్నా యి, 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర నిన్న సాయం త్రం నాటికి బులియన్ విపణిలో రూ.94,000కు చేరింది. గ్లోబల్ మార్కెట్‌లో ఔన్సు పసిడి ధర 3147 డాలర్లకు పెరిగింది. హైదరాబాద్‌లో 10 గ్రాముల ధర రూ.94, 200కు చేరుకుంది.గత రాత్రి 11 గంటలకు గ్లోబల్ మార్కెట్లో ఔన్సు ధర 3110 డాలర్లకు తగ్గింది. భారత్‌లో బంగారం ధర ధర రూ.93,500కు చేరింది. జనవరి 1 నుంచి నిన్నటి వరకు 10 గ్రాముల బంగారం ధర 18.6 శాతం పెరిగింది. ఇక కిలో వెండి ధర రూ.1,01,750గా ఉంది.బంగారం ధర నిన్న ఒక్క రోజులో రూ.2,500 పెరిగింది. కొన్ని నెలల్లో 10 గ్రాముల బంగారం ధర రూ.1 లక్ష చేరే అవకాశాలు లేకపోలేదు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టారిఫ్‌లు విధిస్తారన్న భయంతో పెట్టుబడిదా రులు సురక్షితమైన పెట్టు బడుల వైపుగా మళ్లుతు న్నారు. బంగారంపై ఇన్వెస్ట్ చేస్తున్నారు. ఆభరణాల వ్యాపారులు కూడా భారీగా కొనుగోళ్లు చేస్తుండడంతో బంగారం ధర జీవితకాల గరిష్ఠానికి చేరింది. ఈ ఏడాది ఇప్పటివరకు బంగారం ధర 18 సార్లు కొత్త గరిష్ఠాలను చేరుకుంది. గత ఏడాది మొత్తం కలిపి 40 సార్లకు పైగా ఆల్‌టైమ్ గరిష్టాలను నమోదుచేసు కుంది. ప్రపంచంలో ఆర్థిక మాంద్యం ముప్పు పొంచి ఉంటుందని, యూఎస్ ఫెడరల్ రిజర్వ్ రేటు కోతలు ఉంటాయని ఊహాగానాల మధ్య బంగారంపై పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ రిపోర్ట్ ప్రకారం.. 2019 నాటికి ఇండియన్ల వద్ద దాదాపు 24,000-25,000 టన్నుల మధ్య బంగారం ఉంది. మరోవైపు, ఐదేళ్లలో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండి యా 258 టన్నుల పసిడిని అదనంగా కొనుగోలు చేసింది. ఏడాదిలో ఇండియన్ల వద్ద పసిడి రూపంలో ఉన్న సంపద రూ.60 లక్షల కోట్లు వృద్ధి చెందింది. గత ఏడాది ఇండియా 3,627 టన్నుల పసిడిని దిగుమతి చేసుకుంది.



## నేడు పార్లమెంటు ముందుకు వక్ఫ్ బిల్లు! సభలో నెగ్గుతుందా?

### అధికార విపక్షాల బలాలేంటి?

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 02**




దేశవ్యాప్తంగా గత కొన్ని నెలలుగా తీవ్ర చర్చనీయాంశంగా మారిన వక్ఫ్ సవరణ బిల్లు ఇవ్వాళ పార్లమెంటు ముందుకు రానుంది. మొదట లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లును పెట్టి చర్చించ నున్నారు. ఆ తర్వాత ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపె ట్టేందుకు అధికార ఎన్డీఏ కూటమి సిద్ధం అయింది. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే కూటమి పార్టీల ఎంపీలకు విప్ జారీ చేసింది. 3 రోజు ల పాటు అందరు ఎంపీలు తప్పకుండా సభకు హాజరు కావాలని ఆదేశాలు ఇచ్చిం ది. మరోవైపు.. ఈ వక్ఫ్ సవరణ బిల్లును ప్రతిపక్ష ఇండియా కూటమి వ్యతిరేకిస్తోంది. ఈ క్రమంలోనే ఇండియా కూటమిలోని పార్టీలు.. ఈ బిల్లును అడ్డుకునేందుకు వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నాయి. అటు.. ఇండియా కూటమి పార్టీలు కూడా తమ ఎంపీలు తప్పక సభకు రావాలని ఆదేశాలు జారీ చేశాయి. ఇక లోక్‌సభ, రాజ్యసభల్లో ఎన్డీఏ కూటమికి సరిపడా బలం ఉండటంతో.. ఏదైనా జరిగితే తప్ప ఈ బిల్లు ఆమోదం పొందడం తథ్యంగా కనిపిస్తోంది. బుధవారం మధ్యాహ్నం లోక్‌సభలో ఈ వక్ఫ్ సవరణ బిల్లును ప్రవేశ పెట్టనున్నారు. వక్ఫ్ సవరణ బిల్లు పార్లమెంటు ముందు రానున్న నేపథ్యంలో తమ తమ ఎంపీలు సభకు కచ్చితంగా హాజరు కావాలని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు విప్‌లు జారీ చేశాయి. బుధవారం నుంచి 3 రోజుల పాటు సభలకు కచ్చితంగా రావాలని తమ ఎంపీలను ఆదేశించాయి. ప్రస్తుతం అటు లోక్‌సభ ఇటు రాజ్యసభల్లో అధికార ఎన్డీఏ కూటమికి ఫుల్ మెజారిటీ ఉంది.

## అభిమానుల్ని నిరాశ పరచిన లక్నో సూపర్ జెయింట్స్

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 02**

ఐపీఎల్ 2025 టోర్నీలో భాగంగా లక్నో వేదికగా పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్ తల పడ్డాయి. ఈ మ్యాచ్ లో పంజాబ్ ఘన విజయం సాధించింది. 8 వికెట్ల తేడా తో లక్నోపై గెలుపొందింది. 172 పరుగుల లక్ష్యాన్ని 16.2 ఓవర్లలోనే ఛేదించింది. ప్రభుసిమ్రన్ సింగ్, శ్రేయస్ అయ్యర్ లు హాఫ్ సెంచరీలతో చెలరే . సింగ్ 34 బంతుల్లో 69 పరుగులు చేశాడు. అయ్యర్ 30 బంతుల్లో 52 పరుగులు చేశాడు. వధేరా ధనాధన్ ఇన్నింగ్స్ ఆడాడు. 25 బంతుల్లో 43 పరుగులు చేశాడు. తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో జట్టు 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. పూరన్, బదోనీ రాణించారు. నిలో లస్ పూరన్ 30 బంతుల్లో 44 రన్స్ చేశాడు. ఆయుష్ బదోనీ 33 బాల్స్ లో 41 రన్స్ చేశాడు. అబ్దుల్ సమద్ 12 బంతుల్లో 27 పరుగులు చేశాడు. పంజాబ్ బౌలర్లలో అర్షదీప్ 3 వికెట్లు తీశాడు. కాగా, లక్నో జట్టు కెప్టెన్ రిషబ్ పంత్ మరోసారి తీవ్రంగా నిరాశపరిచాడు. 5 బంతులు మాత్రమే ఆడి 2 పరుగులే చేసి ఔటయ్యా డు. పంత్ ఫ్లాష్ షో పై ఫ్యాన్స్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ఖరీదైన ఆటగాడిగా పంత్ నిలిచాడు. 27 కోట్లకు లక్నో పంత్ ని దక్కించుకుంది. ఈ సీజన్ లో పంత్ ప్రదర్శన పట్ల ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తాను ఆడిన మూడు మ్యాచులలో పంత్ చేసింది 17 పరుగులే. ఢిల్లీ మ్యాచ్ లో డకౌట్ అయ్యాడు. హైదరాబాద్ మ్యాచ్ లో 15 పరుగులు చేయగా, పంజా బ్ తో జరిగిన పోరులో 2 పరుగులే చేశాడు. అటు కీపర్ గానూ, ఇటు కెప్టెన్ గానూ పంత్ ఆకట్టుకోవడం లేదని ఫ్యాన్స్ సీరియస్ అవుతున్నారు.



## మణిపూర్‌లో 1960ల నుండే ఉంటున్న శరణార్థులు ఇప్పుడేమయ్యారు?

**నివాస్ న్యూస్ ప్రతినిధి** ఇంఫాల్ : 1960ల నుంచే వేలాది మంది శరణార్థులు మణిపూర్‌లో స్థిరపడ్డారని, ఆ ప్రజలకు అప్పటి ప్రభుత్వమే పునరావాసం కల్పించడానికి సహాయమందించిందని మణిపూర్ మాజీ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ వ్యాఖ్యానించారు. మరి ఎప్పటి నుంచో ఉంటున్న అప్పటి శరణార్థుల కుటుంబాలు ఏమయ్యాయి? వారిని ఓటర్ల జాబితాలో చేర్చారా? అని బీరెన్ సింగ్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తాజాగా మణిపూర్‌లోని బిజెపి ఎమ్మెల్యేలు శరణార్థుల గురించి స్పందిస్తూ.. రాష్ట్రంలో ఎన్ఆర్‌సి అమలుచేసే ముందు, డిలిమిటేషన్ ప్రక్రియ చేపట్టేముందు 2001 నాటి జనాభాల లెక్కల్ని సమీక్షించాలని వ్యాఖ్యానించారు. బిజెపి నేతల వ్యాఖ్యలపై ఆ రాష్ట్ర మాజీ సిఎం బీరెన్ సింగ్ స్పందించారు. 'మణిపూర్ 1970కి ముందు కేంద్రపాలిత ప్రాంతంగా ఉండేది. 1972 జనవరి 21న ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడింది. పూర్తిస్థాయి రాష్ట్రంగా ఏర్పడకముందే అంటే.. 1960.. 1970ల ప్రారంభంలో వేలాది మంది శరణార్థులు రాష్ట్రంలో స్థిరపడ్డారు. వారికి పునరావాసం కోసం ప్రభుత్వమే సహాయమందించినట్లు అధికారిక పత్రాలు వెల్లడిస్తున్నాయి. మరి అన్నివేల కుటుంబాలు ఇప్పుడేమయ్యాయి. వారు ఈ రాష్ట్ర ప్రజలలో కలిసిపోయారా? అప్పటి నుండి ఎన్నితరాలు పెరిగాయి? ఇప్పటికైనా వారికి పూర్తి హక్కులు లభించాయా? ఈ ప్రశ్నలు ప్రజాక్షేత్రంలో ఎప్పుడూ పూర్తిగా పరిష్కరించబడలేదు.


# ఎన్టీఆర్ జిల్లాలో పింఛన్దారుల సొమ్ముతో పరారైన వెల్ఫేర్ అసిస్టెంట్ తరుణ్ కుమార్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 2**

ఎన్టీఆర్ జిల్లాలోని కంచికచర్లలో పింఛన్ దారులకు ఇవ్వాల్సిన సొమ్ముతో వ్యక్తి పరారయ్యాడు. కంచికచర్ల పట్టణానికి చెందిన సంక్షేమ కార్యదర్శి (వెల్ఫేర్ అసిస్టెంట్) తోట తరుణ్ కుమార్ పింఛన్ దారులకు ఇవ్వాల్సిన సుమారు రూ. 7.55 లక్షలతో పరారైనట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి (ఎంపీడీవో) లక్ష్మీ కుమారి తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. గంపలగూడెం మండలం పెనుగోలనుకు చెందిన తోట తరుణ్ కుమార్ కంచికచర్లలో గత 6 నెలలుగా సంక్షేమ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. పింఛన్ దారులకు ఇవ్వాల్సిన నగదును కార్యాలయం నుంచి తీసుకెళ్లిన అతను.. మంగళవారం ఉదయం పింఛన్ ఇవ్వడానికి రాకపోవడంతో ఎంపీడీవోకు అనుమానం కలిగింది. తరుణ కుమార్ స్వగ్రామం పెనుగోలనులో ఉన్న ఇంటికి ఫోన్ చేయగా అతను స్పందించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. తరుణ్ కుమార్ పై శాఖాపరమైన చర్యలకు ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తామని ఎంపీడీవో వెల్లడించారు.

# ఘనంగా శ్రీ శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం వార్షికోత్సవ మహోత్సవాలు



**గాజువాక,నివాస్ న్యూస్, ఏప్రిల్ 2**

జీవీఎంసీ 87 వాడ పరిధిలో గల కణితి ఆర్ హెచ్ కాలనీ యాదవ వీధిలో శ్రీకృష్ణ యాదవ యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం 18వ వార్షికోత్సవ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మాజీ పెందుర్తి శాసనసభ్యులు తిప్పల గురుమూర్తి రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం తీర్థ ప్రసాదరావు స్వీకరించారు కమిటీ వారి ఆధ్వర్యంలో గణపతి పూజ అగ్ని ప్రతిష్టాపన విశేష పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వార్డు అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎస్ఎస్ విజయరామరాజు, ప్రగడ వేణుబాబు, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు,బోండా గోవిందరాజులు, ప్రగడ శంకర్రావు, సాగి సీతారామరాజు, బడగల రాము, పాలిశెట్టి సూరప్పారావు, మల్ల సూరిబాబు ప్రగడ రాము, ఆది కమిటీ సభ్యులు ఇసరపు అప్పలరాజు, చప్పు కృష్ణ, బొట్ట రవి, ఈ నాని అప్పలకొండ చట్టి రాము తదితరులు పాల్గొన్నారు.

# రూ.12 లక్షల వరకు ఆదాయంపై పన్ను మినహాయింపు?

## కొత్త పన్ను విధానం మీకు లాభదాయకమా?




**హైదరాబాద్ నివాస్ న్యూస్**

ఏప్రిల్ 02 కొత్త ఆర్థిక సంవత్సరం 2025-26 ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమైంది. మంగళ వారం నుంచే కొత్త ఆదాయపు పన్ను విధానం (న్యూ ట్యాక్స్ రిజీమ్) మరియు పాత ఆదాయపు పన్ను విధానం (ఓల్డ్ ట్యాక్స్ రిజీమ్)లో బడ్జెట్ 2025లో చేసిన మార్పులు అమల్లోకి వచ్చాయి. ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన సాధారణ బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు ఆదాయం ఉన్నవారికి పన్నును రద్దు చేసిన విషయం తెలిసిందే. అదే సమయంలో, పాత పన్ను విధానంలో ఎలాంటి మార్పులు చేయలేదు. దీంతో ఇప్పుడు పాత పన్ను విధానం మంచిదా లేక కొత్త పన్ను విధానం మంచిదా అనే ప్రశ్న తలెత్తుతోంది. అలాగే, కొత్త పన్ను విధా నంలో ఏ విధంగా పన్ను ఆదా చేయవచ్చు.. పన్ను చెల్లింపుదారులకు ఎంత మొత్తం ప్రయోజనం చేకూ రనుంది అనే విషయాలను ఇక్కడ వివరంగా తెలుసు కుందాం... కొత్త పన్ను విధానం ప్రకారం,రూ.4 లక్షల వరకు ఆదాయం ఉన్నవారికి ఎలాంటి పన్ను ఉండదు. రూ.4,00,001 నుంచి రూ.8,00,000 వరకు ఆదాయం ఉన్నవారికి 5 శాతం పన్ను వర్తిస్తుంది. రూ.8,00,001 నుంచి రూ.12,00,000 వరకు ఆదాయం ఉన్నవారు 10 శాతం పన్ను చెల్లించాలి. రూ.12,00,001 నుంచి రూ.16,00,000 వరకు ఆదాయం ఉన్నవారికి 15 శాతం, రూ.16,00,001 నుంచి రూ.20,00,000 వరకు ఆదాయం ఉన్న వారికి 20 శాతం చెల్లించవలసి ఉంటుంది... రూ.20,00,001 నుంచి రూ.24,00,000 వరకు ఆదాయం ఉన్నవారికి 25 శాతం , రూ.24,00,001 కంటే ఎక్కువ ఆదాయం ఉన్నవారికి 30 శాతం పన్ను వర్తిస్తుంది.

# ప్రియుడితో కలిసి ఉండాలని ముగ్గురు పిల్లలకు విషం ఇచ్చి చంపిన 45 ఏండ్ల తల్లి



**సంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 2**

సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్‌లో ముగ్గురు పిల్లలకు విషమిచ్చి తల్లి చంపిన ఘటనలో సంచలన విషయాలు వివాహేతర సంబంధం కారణంగా పిల్లలని చంపేయాలని ప్లాన్ చేసిన రజిత(45) ఇటీవల 10 క్లాస్ విద్యార్థుల గెట్ టూ గెదర్ పార్టీలో స్నేహితుడితో రజితకి ఏర్పడ్డ పరిచయం పరిచయం కాస్త వివాహేతర సంబంధానికి దారి తీయడంతో ఘాతుకానికి పాల్పడ్డ రజిత ఈ నెల 27న రాత్రి భోజనం చేసేటప్పుడు పెరుగులో విషపదార్థం కలిపిన తల్లి అయితే పెరుగు తినకుండా.. వాటర్ ట్యాంక్ తీసుకొని కాలనీలో వాటర్ సప్లైకి వెళ్లిపోయిన భర్త చెన్నయ్య.. తర్వాత పిల్లలకు పెరుగన్నం పెట్టిన నిందితురాల అర్ధరాత్రి రెండు గంటలకు చెన్నయ్య ఇంటికి వచ్చేసరికి విగతజీవులుగా పడి ఉన్న ముగ్గురు పిల్లలు సాయికృష్ణ(12), మధు ప్రియ(10), గౌతమ్(08) కడుపు నొప్పిగా ఉందని భార్య రజిత చెప్పడంతో ఆస్పత్రిలో చేర్పించిన భర్త చెన్నయ్య మొదట భర్త చెన్నయ్యపై అనుమానం వ్యక్తం చేసిన పోలీసులు విచారణలో బయటపడ్డ రజిత బాగోతం రజిత టెన్త్ క్లాస్ ప్రియుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

# రేపటి వరకు ఆగండి కంచ గచ్చిబౌలి భూములపై హైకోర్టు!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 02**

హెచ్‌సీయూ భూముల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. రేపటి వరకు పనులు ఆపేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. గురువారం వరకు చెట్లను కొట్టేయొద్దని ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చింది. తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది కోర్టు. రేపు మధ్యాహ్నం 2 గంటల 15 నిమిషాలకు విచారణ ను వాయిదా వేసింది హైకోర్టు.కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో విచారణ రేపటికి వాయిదా పడింది. ప్రభుత్వం తీసు కొచ్చిన 54 జీవోను రద్దు చేయాలంటూ దాఖలైన పిటిషన్ పై కోర్టులో వాదనలు జరిగాయి. 400 ఎకరాల భూమి తమదేనంటూ ప్రభుత్వం చెబుతోందని పిటిషనర్ తరపు న్యాయవాది రవిచంద్ వాదించారు. ఒకవేళ అది ప్రభుత్వ భూమే అయినా సుప్రీం కోర్టు తీర్పునకు కట్టుబడి ఉండాలని న్యాయవాది కోర్టుకు తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అటవీ ప్రాంతాన్ని కొట్టివేయాలంటే నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు.కొన్నాళ్లుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఉద్రిక్త తలు కొనసాగుతున్నాయని పిటిషనర్ తరపు న్యాయ వాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నిరసనలు చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జ్ చేస్తున్నారని చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు, నిబంధనలకు విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు. వివాదాస్పద భూముల్లో మూడు చెరువులు, రాక్ స్ట్రక్చర్ ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రకంపనలు రేపుతున్న హెచ్ సీయూ కంచ గచ్చిబౌలి 400 ఎకరాల భూ వివాదంపై ఇవాళ తెలంగాణ హైకోర్ట్ చీఫ్ జస్టిస్ నేతృత్వంలో విచారణ చేపట్టింది. రెండు పిటిషన్లపై సుదీర్ఘంగా విచారణ జరిగింది. మధ్యాహ్నం 2గంటల 30 నిమిషాల ప్రాంతంలో విచారణ ప్రారంభమైంది. కోర్టు సమయం ముగిసే వరకు ఇదే అంశంపై సుదీర్ఘంగా విచారణ జరిగింది. వటా ఫౌండేషన్ తరపున న్యాయవాది నిరంజన్, హెచ్ సీయూ విద్యార్థుల తరపు న్యాయవాది సీనియర్ కౌన్సిల్ రవిచంద్ వాదనలు వినిపించారు. అదంతా ఫారెస్ట్ కు సంబంధించిన ల్యాండ్ అని, డీఫారెస్ట్ చేయాల నుకుంటే ఎక్స్ పర్ట్ కమిటీతో పూర్తిగా అధ్య యనం చేయాలన్నారు. అక్కడ చాలా పక్షులు, జంతువులు ఉన్నాయని.. మూడు చెరువులు ఉన్నాయని.. వీటన్నింటిని పరిశీలనలోకి తీసుకోవా లని వాదనలు వినిపించా రు. అయితే, నిబంధనలకు విరుద్ధంగా అటవీ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని సుదీర్ఘంగా తమ వాదనలు వినిపించారు.

# అవిశ్వాస తీర్మాణానికి కౌన్సిలర్లు పట్టు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

సామర్లకోట : సామర్లకోట మున్సిపల్ ఛైర్‌పర్సన్ మార్పు తథ్యంగా కనిపిస్తోంది. అవిశ్వాస తీర్మాణం కోసం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఉబా జాన్ మోజెస్‌తో పలువురు కౌన్సిలర్లు కలెక్టర్ షాన్‌మోహన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. గత కొద్ది నెలలుగా ఛైర్‌పర్సన్ మార్పు అంశంపై చర్చ సాగుతోంది. తాజాగా 22 మంది వైసిపి కౌన్సిలర్లు కలెక్టర్‌ను ప్రత్యేక సమావేశం నిర్వహించాలని కోరారు. కలెక్టర్‌కు అందజేసిన లేఖను మున్సిపల్ కమిషనర్ శ్రీవిద్యకు వైస్ ఛైర్మన్ ఊబా జాన్ మోసెస్, కౌన్సిలర్లు పాగా సురేష్, ఆవాల లక్ష్మీ నారాయణ, యార్లగడ్డ జగదీశ్, నేతల హరిబాబు, వైసిపి నాయకులు రెడ్నం దొరబాబు అందజేశారు. కౌన్సిల్ ప్రత్యేక సమావేశం నిర్వహణపై కలెక్టర్ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని కమిషనర్ శ్రీవిద్య తెలిపారు.

# 7.22 కోట్ల రూపాయల అవినీతి కేసు

## హైకోర్టులో ముద్దాయి తరుపున వాదనలు లేకుండానే విచారణ



భద్రాది కొత్తగూడెం హైదరాబాద్ ఏప్రిల్ 2 నివాస్ న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణానికి చెందిన కురు చే టీ రాము ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్‌గా 18-11-2005 నుండి 13-02-2013 వరకు పనిచేశారు. ఈ కాలంలో ఆయన కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణలపై సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి 2013లో లోకాయుక్త జస్టిస్ సుబాసన్ రెడ్డి వద్ద పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసు విచారణ నిమిత్తం టి ఎస్ సి ఎస్ యాక్ట్ యు/ఎస్ 51 ప్రకారం విచారణకు న్యాయమూర్తి ఆదేశించారు.

అవినీతిపై లోకాయుక్త నివేదిక

లోకాయుక్త విచారణలో అప్పటి అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎన్. వెంకటేశ్వర్లు నివేదిక ఇచ్చారు. అందులో,

3.15 కోట్ల రూపాయల రేడియేషన్ ప్లాంట్ నిర్మాణం కేటాయింపులో నకిలీ లెక్కలు చూపడం

దీపావళి సామాను అమ్మకాల అవకతవకలు

ఎరువుల, విత్తనాల సరఫరాలో అవినీతి

ఔట్ సోర్సింగ్ ఉద్యోగ నియామకాలలో అక్రమాలు

అవినీతిమయంగా జీతాల పెంపు - చెల్లింపు

మొత్తం 7.22 కోట్ల రూపాయల అవినీతి జరిగినట్లు నివేదికలో వెల్లడైంది.

హైకోర్టులో విచారణ

డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కురు చే టీ రాము హైకోర్టును ఆశ్రయించారు. లోకాయుక్త జస్టిస్ సి.వి. రాములు ఇచ్చిన ఆదేశాల ప్రకారం రిట్ పిటిషన్ (22117/2020) హైకోర్టులో సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి ద్వారా దాఖలైంది. 27-03-2025న హైకోర్టు ధర్మాసనం ఇరు వైపులా వాదనలు వినిపించింది.

ప్రభుత్వ న్యాయవాది వాదనలు

ప్రభుత్వ న్యాయవాది 7.22 కోట్ల రూపాయల అవినీతి జరిగినట్లు కౌంటర్ దాఖలు చేశారు. అయితే, హైకోర్టు న్యాయమూర్తి "అవినీతి జరిగిందని నిర్ధారణ అయితే క్రిమినల్ కేసులు ఎందుకు నమోదు కాలేదు?" అని ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించారు.

పిట్టా శ్రీనివాసరెడ్డి వాదనలు

పిట్టా శ్రీనివాసరెడ్డి హైకోర్టులో లోకాయుక్త నివేదికలో పేజీ నం. 47 ఉల్లేఖిస్తూ, కురు చే టీ రాము అవినీతికి పాల్పడినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని వివరించారు. ఆయన వాదనలో:

7.22 కోట్ల రూపాయలను 18% వడ్డీతో రికవరీ చేయాలని

ఐ పి సి సెక్షన్ 403, 405, 409, 477ఎ కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు.

ముద్దాయి తరుపున వాదనలు లేకపోవడం

కురు చే టీ రాము తరుపున న్యాయవాది హైకోర్టుకు హాజరు కాలేదు. కౌంటర్ దాఖలు చేయలేదు. తదుపరి విచారణ హైకోర్టు తదుపరి విచారణను 03-04-2025కు వాయిదా వేసింది.

తీర్పు కోసం ఎదురుచూపు

ఈ కేసు తెలంగాణలో ప్రభుత్వ నిధుల దుర్వినియోగంపై ప్రాముఖ్యత సంతరించుకుంది. హైకోర్టు తదుపరి నిర్ణయం ప్రభుత్వ విధానాలపై, అవినీతి నియంత్రణ చర్యలపై ప్రభావం చూపనుంది.

# పేదల నడ్డి విరుస్తున్న మైక్రో ఫైనాన్స్..!

**అమాయక ప్రజలను ఆదుకోవాలని డిమాండ్..!**

**సామాన్య ప్రజలు రుణదాతల వలలో పడవద్దు అని ప్రభుత్వం ప్రకటనలు చేయాలి...!**

**రుణతాతల ఫిర్యాదులకై టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలి**

**చుంచు కుమార్ అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు**



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 2**

హైదరాబాద్ మైక్రో ఫైనాన్స్ సంస్థల దోపిడీతో తెలంగాణలో పేద ప్రజలు ఆర్థిక బానిసత్వంలో కూరుకుపోతున్నారు. అధిక వడ్డీతో ప్రజలను మోసం చేస్తున్న ప్రైవేట్ రుణదాతలపై కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ డిమాండ్ చేశారు.

మోసపోతున్న పేదలు - విపత్కర పరిస్థితులు

అక్రమ రుణదాతల దోపిడీ: ప్రభుత్వ అనుమతుల్లేకుండా వేలాది ప్రైవేట్ ఫైనాన్సర్స్ పేదలకు స్వల్ప రుణాలు ఇచ్చి, అనేక రెట్ల వడ్డీతో వసూలు చేస్తున్నారు. ఆర్థిక భారం: ఒక రూపాయి రుణం తీసుకుంటే పది రూపాయలు తిరిగి చెల్లించాల్సిన పరిస్థితి. పేదలు ఆర్థికంగా విచ్ఛిన్నమవుతున్నారు. బలవంతపు వసూళ్లు: రుణగ్రస్తులు తినేది, తాగేది, నిద్రించే సమయం కూడా ఫైనాన్స్ సంస్థల నియంత్రణలో ఉండేలా భయంకర వత్తిడి తలెత్తుతోంది.

ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకోవాలి

అక్రమ రుణదాతలపై చర్యలు: లైసెన్స్ లేకుండా ఫైనాన్స్ వ్యాపారం చేస్తున్న వారిపై కఠిన చట్టాలు అమలు చేయాలి.

ప్రత్యేక హెల్ప్‌లైన్: బాధితులు ఫిర్యాదు చేయడానికి ప్రత్యేక టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలని డిమాండ్.

ఆత్మహత్యలు పెరుగుతున్న ప్రమాదం: అధిక వడ్డీ భారం తట్టుకోలేక అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు.

జర్నలిస్టుల పోరాటం

ఈ దోపిడీని వెలుగులోకి తీసుకురావడంలో అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్ట్ యూనియన్ కీలక పాత్ర పోషిస్తోంది. పేద ప్రజలకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగుతుందని చుంచు కుమార్ స్పష్టం చేశారు.

వేమన పద్యంతో ఘాటు వ్యాఖ్య

"ధనమంటె ధర్మంబు దెచ్చునటంచు
ధనమంటె యాశకీ దొచ్చునటంచు
ధనమని ధర్మంబు మర్చు నగదే
ధనమంటే దయ్యమై దెలుపుదునో"

అధిక ధనార్జన కోసం ప్రజల ప్రాణాలను కూడా లెక్కచేయని రుణదాతలను నియంత్రించకపోతే, ఇది మరింత పెద్ద విపత్తుకు దారి తీస్తుందని యూనియన్ హెచ్చరించింది. పేదలపై మైక్రో ఫైనాన్స్ దోపిడీని అరికట్టేందుకు ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ముస్లింల హక్కులను ఉల్లంఘించడమే : ముఫ్తీ

**నివాస్ న్యూస్ ప్రతినిధి**




శ్రీనగర్ : వక్ఫ్ సవరణ బిల్లుతో మోడీ ప్రభుత్వం ముస్లింల హక్కులను ఉల్లంఘిస్తోందని పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ (పిడిపి) అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం లోక్‌సభలో కేంద్రమంత్రి కిరణ్ రిజిజు వక్ఫ్ సవరణ బిల్లుని ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈ బిల్లుపై ఆమె మాట్లాడారు. ముస్లింలే లక్ష్యంగా ఈ బిల్లుని ప్రవేశపెట్టారని, ముస్లింల ఆస్తులను లాక్కునే ప్రయత్నమని దుయ్యబట్టారు. గత పదేళ్లుగా ముస్లింలకు వ్యతిరేకంగా బిజెపి ప్రభుత్వం చేపట్టిన చర్యల్లో భాగమే ఇది అని, ఇప్పుడు వక్ఫ్ సవరణ బిల్లుతో ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు యత్నిస్తోందని ముఫ్తీ ఒక ప్రకటనలో తెలిపారు. హిందూ -ముస్లిం ఐక్యతకు ప్రతీక అయిన "గంగా -జముని తెహజీబ్"ను ప్రస్తావిస్తూ.. దేశంలో సోదరభావాన్ని బిజెపి దెబ్బతీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. తమ చర్యలతో కలిగే దీర్ఘకాల పరిణామాలపై బిజెపి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. ప్రస్తుతం బిజెపి అధికారంలో ఉండవచ్చని, కానీ రేపు బిజెపి అధికారంలో ఉండకపోవచ్చని ..కానీ వారు వెళ్లే సమయానికి దేశం మొత్తం నాశనమైపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ముస్లింల హక్కులను ఉల్లంఘిస్తోందని, కానీ రాబోయే కాలంలో దేశ మొత్తం దీని పరిణామాలను అనుభవించాల్సి ఉటుందని ఆవేదన వ్యక్తం చేశారు.

# సీఎం చంద్రబాబును కలిసిన ఎం ఎల్ సి నాగబాబు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 2**

భార్యతో కలిసి సచివాలయానికి వెళ్లిన నాగబాబు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన నాగబాబు

# దేశవ్యాప్తంగా టోల్ చార్జీలను పెంచాం ఎన్ హెచ్ ఐ




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 2**

నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్హెచ్ఎఐ) దేశంలోని జాతీయ రహదారులు, ఎక్స్ప్రెస్వేల టోల్ ఛార్జీలపై సగటున 4 నుంచి 5 శాతం వరకు పెంచింది. దేశవ్యాప్తంగా సవరించిన టోల్ ఛార్జీలు మంగళవారం(ఏప్రిల్ 1) నుంచి అమల్లోకి వచ్చాయని హైవే మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారి ఒకరు జాతీయ మీడియాకు తెలిపారు. ప్రతి ఏటా సమీక్షలో భాగంగా పెంపు ప్రక్రియను చేపడుతున్నట్టు ఎన్హెచ్ఎఐ పేర్కొంది.

# లైసెన్స్‌డ్ తుపాకులు అప్పగించాలి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 2**

హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో లైసెన్స్‌డ్ తుపాకులు ఉన్నవారు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో వాటిని అప్పగించాలని సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల23న ఎన్నికలు జరిగి 25న ఫలితాలు వెలుడవతాయని తెలిపారు. 29వ తేదీ తర్వాత ఎవరి తుపాకులు వారికి అందజేస్తారని సీపీ వెల్లడించారు. తుపాకులు డిపాజిట్ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

# నేడు 5 గురు ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 2**

నేడు ఏపీ అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల ప్రమాణస్వీకారం. ఎమ్మెల్సీలుగా నాగబాబు, సోమువీర్రాజు, బీద రవిచంద్ర, బీటీ నాయుడు, కావలి గ్రీష్మ ప్రమాణస్వీకారం.

# ఆయిల్ ఫాం గెలలు ధర రూ.21000

**నివాస్ న్యూస్ ప్రతినిధి** అశ్వారావుపేట : ఆయిల్ ఫాం టన్ను గెలలు ధర మార్చి నెలకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. ఈ మేరకు ఏప్రిల్ 1 వ తేదీన ఈ ధరను ఆయన ప్రకటించారు.టన్ను గెలలు ధర రూ.21000 లు గా నిర్ధారించారు.ఫిబ్రవరి లో టన్ను గెలలు ధర రూ.20871 లు ఉంది.దీంతో గత నెలలో పోల్చితే మార్చి నెలలో టన్నుకు రూ.129 లు పెరుగు దల కనిపిస్తుంది. ఈ ఏడాది ఆయిల్ ఇయర్ నవంబర్ నుండి మార్చి వరకు టన్ను గెలలు ధర ఇరవై వేలు పైనే చెల్లుబాటు అవుతుంది.


# ప్లాస్టిక్ వ్యర్థాలతో జీవరాశిపై తీవ్ర ప్రభావం




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం) : ప్లాస్టిక్ వ్యర్థాలతో జీవరాశిపై తీవ్ర ప్రభావం పడుతోందని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం ఎనర్జీ మాజీ డైరెక్టర్ విఎస్ఆర్కె.ప్రసాద్ తెలిపారు. ప్లాస్టిక్ వినియోగం ఆరోగ్యానికి ప్రమాదకరమని, వాతావరణంపై ప్రభావం చూపుతోందని తెలిసినా ప్రజలు వినియోగిస్తూనే ఉన్నారన్నారు. కొసరాజు వెంకటేశ్వరరావు 43వ వర్ధంతిని పురస్కరించుకొని డాబా గార్డెన్స్‌లోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో గురజాడ అధ్యయన వేదిక కన్వీనర్ చలపతిరావు అధ్యక్షతన 'విశాఖ నగర అభివృద్ధి %-% పర్యావరణం' అనే అంశంపై బుధవారం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య వక్తగా విఎస్ఆర్కె.ప్రసాద్ హాజరై మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో ప్లాస్టిక్ రీసైకిల్ చేయడం ద్వారా డీజిల్‌ను ఉత్పత్తి చేస్తున్నారని తెలిపారు. నిరూపయోగమైన ఎలక్ట్రానిక్ వస్తువులను రీసైకిల్ చేస్తే కొంత వరకు పర్యావరణాన్ని కాపాడవచ్చని వివరించారు. మన రాష్ట్రంలో ఈ-వేస్ట్ కలెక్షన్ పాయింట్ లేకపోవడం దురదృష్టకరమన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, లేదా ఉన్న ప్లాస్టిక్‌ను రీసైకిల్ చేయాలని సూచించారు. నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి వి.బాలమోహన్‌దాస్ మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రంలో కలుస్తున్నాయని, దీనివల్ల చేపలు, వాటిని తింటున్న మనుషులు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు.

# అమరావతికి విజయవాడ-హైదరాబాద్ రహదారి నుంచి ప్రతిష్టాత్మక ప్రవేశద్వారం




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 2**

మూలపాడు నుంచి అమరావతికి ప్రత్యేక ప్రవేశద్వారం ఏర్పాటుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది.ఈ ప్రాజెక్టులో 4 కిలోమీటర్ల ఐకానిక్ వంతెన నిర్మాణం కూడా ఉంది, ఇది కృష్ణా నదిపై నిర్మించి రాయపుడితో అనుసంధానం చేయనున్నారు. ప్రాజెక్టు రూపకల్పననివేదిక సిద్ధంకోసంటెండర్లుఆహ్వానించినట్లుఅధికారులు వెల్లడించారు.

# మధురవాడ ప్రేమోన్మాది ఘటనపై స్పందించిన హోంమంత్రి అనిత




**విశాఖపట్నం జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 2**

విశాఖనగర పోలీస్ కమీషనర్ శంకబ్రత బాగ్చీతో ఫోన్ లో మాట్లాడిన హోంమంత్రి అనిత బాధితురాలు నక్క దివ్య ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసిన హోంమంత్రి దివ్యకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశం ప్రేమోన్మాదిని త్వరగా గాలించి పట్టుకుని కఠినంగా శిక్షించాలని పోలీసులకు ఆదేశం దివ్య తల్లి లక్ష్మి మృతిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన హోంమంత్రి అనిత

# ఆయిల్ ఫాం రాయితీ బాయిలు విడుదల

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అశ్వారావుపేట : గత నాలుగు ఏళ్ళుగా ఆయిల్ ఫాం సాగు దారులకు రాయితీ బకాయిలను ఏప్రిల్ 1 మంగళవారం రైతులు ఖాతాల్లో జమ కావడంతో బుధవారం తెలంగాణ ఆయిల్ ఫాం అసోసియేషన్ సంఘం నేతలు అశ్వారావుపేట పరిశ్రమ ప్రాంగణంలో సమావేశం అయి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు కృతజ్ఞతలు తెలిపారు. గత నెల 24 న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు ఈ బకాయిలు విషయం వాట్సాప్ సందేశం పంపగా నే ఆఘమేఘాల పై స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉద్యాన శాఖ అధికారులతో సంప్రదించే బకాయిలు చెల్లించాల్సి ఉంది గా ఆదేశాలు ఇచ్చారని సంఘం నేత ఆలపాటి రామ చంద్ర ప్రసాద్ హర్షం తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటగిరి సీతారామ స్వామి,శీమకుర్తి వెంకటేశ్వరరావు,మొగళ్ళపు చెన్నకేశవ రావు,ముళ్ళగిరి క్రీస్తు లు ఉన్నారు.

# టపాసుల గోదాంలో భారీ పేలుడు?

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 02**



గుజరాత్‌లోని దీసా పట్టణానికి సమీపంలోని పటాకుల గోదాములో మంగళవారం సాయంత్రం భారీ పేలుడు సంభవించిం ది. ఈ ప్రమాదంలో మధ్యప్రదేశ్‌కు చెందిన 21 మంది కార్మికులు, వారి కుటుంబ సభ్యులు దుర్మర ణం చెందగా, ఆరుగురు గాయపడ్డారు. ప్రాథమిక దర్యాప్తు ప్రకారం బాయిలర్ పేలడంతో గోదాము పైకప్పు, కొన్ని గోడలు కూలిపోయాయని జిల్లా ఎస్పీ తెలిపారు. అగ్నిమాపక శాఖ వెంటనే మంటలను అదుపు చేసిం దని చెప్పారు. మృతుల కుటుంబాలకు గుజరాత్ సీఎం రూ.4 లక్షల ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. పేలుడు తర్వాత గోడౌన్ స్లాబ్ కూలిపోవడంతో ప్రాణనష్టం సంభవించిం దని ఎస్పీ అక్షయ్‌రాజ్ మక్వానా తెలిపారు. పేలుడుకు గల కారణాన్ని తెలుసుకొనేందుకు ఫోరెన్సిక్ బృందాలు ప్రయత్ని స్తున్నాయన్నారు. ఈ గోదాంలో అక్రమంగా బాణసంచా నిల్వ చేస్తున్నా రని తేలింది. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి, దర్యాప్తు కోసం ఐదు బృందాలను ఏర్పాటు చేశారు. డిప్యూటీ ఎస్పీ స్థాయి అధికారి నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను సైతం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీసా సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ నేహా పంచల్ మాట్లాడు తూ. గోదాంలో మొదట్లో బాణ సంచా నిల్వ చేసేందుకు లైసెన్స్ ఉందని.. కానీ డిసెంబర్ 31, 2024న గడువు ముగిసిన తర్వాత లోపాల కారణంగా దాన్ని పునరుద్ధరించలేదన్నారు. లైసెన్స్ గడువు ముగిసిన తర్వాత వారు పునరు ద్ధరణ కోసం దరఖాస్తు చేసుకున్నారు. యూనిట్‌లో సరైన సౌక ర్యాలు లేవని అధికారులు గుర్తించి.. లైసెన్స్ పునరు ద్ధరణ ప్రక్రియ నిలిపివేసి నట్లు తెలిపారు. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ, గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రధాని సహాయ నిధి నుంచి రూ.2లక్షలు, రాష్ట్ర ప్రభు త్వం తరపున రూ.4లక్షల చొప్పున ఆర్థికసాయం ప్రకటించారు. క్షతగాత్రులకు చెరో రూ.50వేలు చొప్పున ప్రకటించారు. మరోవైపు, మధ్యప్రదేశ్ సీఎం ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తమ రాష్ట్రం నుంచి కార్మికులు అక్కడ మృతిచెందడంతో వారికి రూ.2లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా, క్షతగాత్రుల కు రూ.50వేలు చొప్పున సాయం ప్రకటించారు.

# తెలంగాణలో నాలుగు రోజులు వానలు.. అరెంజ్ అలెర్ట్ జారీ

**హైదరాబాద్ నివాస్ న్యూస్**





ఏప్రిల్ 2 నేడు, రేపు వడగండ్లు.. ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన ఐఎండీ ఆ తర్వాత రెండు రోజులు హైదరాబాద్, వెలుగు రాష్ట్రంలో కొద్ది రోజులపాటు ఎండలు తగ్గనున్నాయి. అటు చత్తీస్గఢ్, మహారాష్ట్ర మీదుగా ఉపరితల ఆవర్తనం, దానికి అనుకుని ద్రోణి.. ఇటు మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు మీదుగా మరో ఆవర్తనం కొనసాగుతుండడంతో రాష్ట్రంలో బుధవారం నుంచి నాలుగు రోజుల పాటు వడగండ్లతో కూడిన వర్షాలు పడనున్నాయి. బుధవారం, గురువారం వడగండ్లతో పాటు ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వర్షాలు పడే ప్రమాదం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. గంటకు 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. ఈ మేరకు ఆ రెండు రోజులకు ఆరెంజ్ అలర్ట్లు జారీ చేసింది. బుధవారం ఏడు జిల్లాలకు.. ఆదిలాబాద్, కుమ్రంభీం, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, మెదక్, కామారెడ్డి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ఇచ్చింది. గురువారం 14 జిల్లాలు.. ఆదిలాబాద్, కుమ్రంభీం, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్, నాగర్కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగుళాంబ గద్వాలకు ఆరెంజ్ అలర్ట్ విడుదల చేసింది. ఆ రెండు రోజుల పాటు ఆయా జిల్లాల్లో వడగండ్లు పడుతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఆ తర్వాత శుక్రవారం, శనివారం రెండు రోజులు కూడా గంటకు 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, అన్ని జిల్లాలకు ఎల్లో అలర్ట్ఇష్యూ చేసింది. హైదరాబాద్లోనూ గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ నాలుగు రోజుల పాటు టెంపరేచర్లు 2 నుంచి 4 డిగ్రీల వరకు తగ్గే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది.

గత ఏడాదితో పోలిస్తే తక్కువే

రాష్ట్రంలో మంగళవారం అన్ని జిల్లాల్లోనూ 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 12 జిల్లాల్లో 41 డిగ్రీలకుపైగా టెంపరేచర్లు నమోదయ్యాయి. అత్యధికంగా ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లో 41.5 డిగ్రీల టెంపరేచర్ నమోదైంది. నల్గొండలో 41.4, భద్రాద్రి, జోగుళాంబ గద్వాలలో 41.3, మంచిర్యాల, నిర్మల్జిల్లాల్లో 41.2, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, వికారాబాద్జిల్లాల్లో 41.1, ములుగు, జగిత్యాల జిల్లాల్లో 41 డిగ్రీల చొప్పున టెంపరేచర్లు నమోదయ్యాయి. మిగతా జిల్లాల్లో 40 నుంచి 40.8 మధ్య ఉష్ణోగ్రత రికార్డయింది. అయితే, నిరుడు ఇదే టైంతో పోలిస్తే.. ఈ ఏడాది ఉష్ణోగ్రతలు తక్కువగానే ఉన్నాయి. నిరుడు ఇదే టైంకు ఉష్ణోగ్రతలు 43 డిగ్రీల మార్కు దాటాయి. 19 జిల్లాల్లో 42 డిగ్రీలకన్నా ఎక్కువ టెంపరేచర్లు రికార్డ్ అయ్యాయి. నిరుటితో పోలిస్తే ఇప్పుడు టెంపరేచర్లు కాస్తంత తక్కువగా నమోదయ్యాయి.ఈదురుగాలులు, వాన.. ఎల్లో అలర్ట్ 2 నుంచి 4 డిగ్రీలు తగ్గనున్న టెంపరేచర్లు

# ది గ్రేట్ గాడ్స్ మెన్ "రతన్ టాటా" వంటమనిషికి రూ.కోటి.

**హైదరాబాద్ నివాస్ న్యూస్**



ఏప్రిల్ 2 పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా వీలునామా గురించి మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చాయి. తనకు ఎప్పటి నుంచో వంట వండిపెడుతున్న కుక్ రజన్ షాకు ఆయన రూ.కోటి ఇచ్చారు.. అందులో రూ. 51 లక్షల రుణ మాఫీ కూడా ఉంది. ఇంటి పనులు చేసే సుబ్బయ్యకు రూ.66 లక్షలు, సెక్రటరీ డెల్నాజుకు రూ.18 లక్షలు రుణం మాఫీ చేశారు. తన ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ శంతను నాయుడుకు ఎంబీఏ కోసం పొడిగించిన రూ.కోటి రుణాన్ని రతన్ టాటా మాఫీ చేశారు. పార్ట్ టైమ్ హెల్పర్లు, కార్ క్లీనర్లకు రూ. లక్ష పంపిణీ చేయాలని కూడా ఆయన వీలునామాలో నిర్దేశిస్తున్నారు. రతన్ టాటా తన దుస్తులను ఎన్ జి ఓ.లకు విరాళంగా ఇవ్వాలని టాటా 2022 ఫిబ్రవరి 23 నాటి తన వీలునామాలో పేర్కొన్నారు. తద్వారా వాటిని పేదలకు పంపిణీ చేయవచ్చు. బ్రూక్స్ బ్రదర్ షర్టులు, హెర్మ్స్ టైలు, పోలో, డాక్స్, బ్రియోని సూట్లు వంటి బ్రాండ్లను రతన్ టాటా ధరించేవారు. రతన్ టాటా పెంపుడు జంతువు టిటో గురించి వీలునామాలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. జర్మన్ షెపర్డ్ కోసం ఆయన రూ. 12 లక్షలు కేటాయించారు. ప్రతి త్రైమాసికానికి రూ.30వేల చొప్పున వాటికి ఖర్చే చేసేలా నిధులను ఇవ్వాలని తన వీలునామాలో రాశారు.

బాంబే హైకోర్టులో పిటిషన్లు

అటు తన సవతి సోదరీమణులు అయిన శిరీన్ జజీభోయ్, దియానా జజీభోయ్ పేరు మీద రూ.800 కోట్లు రాశారు రతన్ టాటా. ఇందులో ఫిక్స్ డిపాజిట్లు, స్టాక్స్తో పాటు ఖరీదైన వాచ్లు, పెయింటింగ్స్ వంటి విలువైన వస్తువులున్నాయి. ఇక టాటా గ్రూప్ మాజీ ఉద్యోగి, రతన్కు అత్యంత సన్నిహితుడైన మోహిన్ ఎం దత్తాకు కూడా ఏకంగా రూ.800 కోట్ల విలువైన ఆస్తులు రాసిచ్చారు. కాగా రతన్ టాటాకు రూ.10వేల కోట్ల ఆస్తులుండగా, రూ.3800 కోట్లను దానధర్మాలకు ఇచ్చేశారు. 2022 ఫిబ్రవరి 23న రాసిన ఈ వీలునామా ప్రకారం ఆస్తుల కేటాయింపు జరగాల్సి ఉంటుంది.. ఇప్పటికే దీనిపై బాంబే హైకోర్టులో పిటిషన్లు ధాఖలైంది. ఇదంతా పూర్తయ్యేసరికి మరో ఆరు నెలలు పడుతుంది..

# ఒకే ఊరిలో ఒకే నెలలో ముగ్గురికి అస్వస్థత

**నివాస్ న్యూస్ ప్రతినిధి** అశ్వారావుపేట : గడిచిన మార్చి లో ఒకే ఊరిలో ఒకే సామాజిక వర్గం కు చెందిన ముగ్గురు గిరిజనులు తీవ్ర అస్వస్థతకు గురికావడం,అందులో ఇద్దరు మృతి చెందగా ఒకరు ప్రస్తుతం చికిత్స పొందుతూ మంచానికే పరిమితం అయి భారంగా కాలం వెల్ల దీస్తున్నాడు. ఇందులో ఓ ఇద్దరు ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో అసలు ఎందుకు సంభవించింది?భవిష్యత్తులో ఇంకేం జరగబోతుందో నని ఆ గ్రామస్తులు ఆందోళనలు కు గురి అవుతున్నారు. అశ్వారావుపేట మండలం, మల్లాయిగూడెం పంచాయితీ పండువారిగూడెం. ఈ గ్రామానికి చెందిన మడకం గోవిందు కు 35 సంవత్సరాలు.మార్చి 11 తేదీన కుటుంబ సభ్యులతో మాట్లాడుతూనే అకస్మాత్తుగా తీవ్ర అస్వస్థతకు గురై కుప్ప కూలాడు.గమనించిన కుటుంబ సభ్యులు స్థానిక వైద్యుడి చే ప్రథమ చికిత్స చేయించారు.అధిక రక్తపోటు కారణంతో కాలు చేయి పడిపోయాయని వేరే పెద్ద ఆస్పత్రికి తరలించాలని సూచించడంతో రాత్రికి రాత్రే ఖమ్మం ప్రైవేట్ ఆసుపత్రి కి తరలించారు.

# యహీ జమీన్ కబ్జా.. వక్ఫ్ ఆస్తులే టార్గెట్!

**వక్ఫ్ బోర్డుపై లౌకికాస్త్రం రెడీ**
**కబ్జాకోరులకే కొత్త సర్వే లాభం**
**58,889 స్థలాలు అన్యాక్రాంతం**
**?4.35 లక్షల కోట్ల ఆస్తులు అదృశ్యం**
**కోర్టు బోనులో ?13వేల కోట్ల ఆస్తి**
**వ్యతిరేకిస్తున్న ముస్లిం వర్గాలు**
**ఫైనల్ చేసేందుకు కేంద్రం సన్నద్ధం**
**లోక్సభ నిర్ణయమే తుది తీర్పు**




హైదరాబాద్, నివాస్ న్యూస్ ప్రతినిధి లక్షల కోట్ల విలువ చేసే వక్ఫ్ బోర్డు ఆస్తులపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. సచార్ కమిటీ నివేదిక బూజును దులిపింది. ఈ వక్ఫ్ చట్టం సంప్రోక్షణకు కంకణం కట్టుకుంది. ఈ బిల్లును గత ఏడాది ఆగస్టులో లోక్సభలో ప్రవేశపెట్టారు. కానీ తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావటంతో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన దాదాపు 31 మంది ఎంపీలతో జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జేపీసీ)కి పంపారు. జేపీసీ ప్రతిపాదనలతో వక్ఫ్ సవరణ 2024 బిల్లు ఆమోదం కోసం బుధవారం లోక్సభలో ప్రవేశపెడుతోంది. ఈ బిల్లుపై చర్చకు ఎనిమిది గంటల సమయం కేటాయించామని, అవసరమైతే మరింత పొడిగిస్తామని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. ఈ బిల్లుకు ఆమోదం లభిస్తుందో.. లేదో.. అసలు వక్ఫ్ చట్టం సవరణకు దారి తీసిన స్థితి గతులేంటీ? అసలు వక్ఫ్ అంటే ఏంటి? వక్ఫ్ ఆస్తుల మీద వివాదాలు ఏంటి?.. కేంద్రం చెబుతున్న సంస్కరణలు ఏంటి? వ్యతిరేక వర్గాల వాదనలు ఏంటీ? చదివి తెలుసుకుందాం..

వక్ఫ్ అంటే ముస్లిం హితం

ఇస్లాం సంప్రదాయంలో, ముస్లిం సమాజ ప్రయోజనం కోసం చేసే దానం లేదా విరాళాన్ని వక్ఫ్ అంటారు. వక్ఫ్ ఆస్తులన్నీ భగవంతుడికి చెందుతాయి. వీటిని అమ్మడం లేదా సొంత ప్రయోజనాలకు ఉపయోగం నిషేదం. అందుకే వక్ఫ్ భూములను మసీదులు, మదర్సాలు, శ్మశాన వాటికలు, అనాథాశ్రమాల నిర్మాణం కోసం ఉపయోగించారు. 12వ శతాబ్ధంలో మధ్య ఆసియా నుంచి వచ్చిన ఢిల్లీ సుల్తానుల పాలనలో భారతదేశంలో వక్ఫ్ సంప్రదాయానికి బీజం పడింది. ఈ ఆస్తులన్నింటినీ 1995 వక్ఫ్ చట్టం ప్రకారం రాష్ట్ర స్థాయి వక్ఫ్ బోర్డులు నిర్వహించాలి. ఈ బోర్డులో ప్రభుత్వం నియమించే వ్యక్తులు, ముస్లిం ప్రజా ప్రతినిధులు, స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యులు, ఇస్లామిక్ స్కాలర్లు, వక్ఫ్ ప్రాపర్టీస్ మేనేజర్లు ఉంటారు.

అన్యాక్రాంతానికి అంకురం..

దేశంలో వక్ఫ్ బోర్డులే అతిపెద్ద భూస్వాములని ప్రభుత్వం చెబుతోంది. దేశ వ్యాప్తంగా దాదాపు 8,72,351వక్ఫ్ ఆస్తులున్నాయి. ఇవన్నీ 9,40,000 ఎకరాల్లో ఉన్నాయి. వీటి విలువ ?1.20 లక్షల కోట్లు

ఇక వక్ఫ్ బోర్డుల్లో అవినీతి జాడ్యం మితిమీరింది. ముస్లిం సంఘాలు కూడా అంగీకరిస్తున్నాయి. అనేక మంది వక్ఫ్ బోర్డు సభ్యులు నిబంధనలను ఉల్లంఘించి కబ్జాదారులతో రాజీ పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆస్తుల్లో గణనీయ భాగాన్ని వ్యక్తులు, వ్యాపార సంస్థలు, ప్రభుత్వ సంస్థలు ఆక్రమించాయని ఆరోపణలు కోకొల్లలు.

గుర్తుతెలియని వ్యక్తుల కబ్జాలో

దేశంలో ముస్లింల సామాజిక స్థితిగతులను తెలుసుకునేందుకు 2006లో అప్పటి యూపీఏ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సచార్ కమిటీ తన నివేదికలో వక్ఫ్ చట్టంలో సంస్కరణలు అవసరమని సూచించింది. వక్ఫ్ బోర్డుల ఆధీనంలోని ఆస్తులతో పోల్చుకుంటే వాటి మీద బోర్డులకు అందుతున్న ఆదాయం చాలా తక్కువని కమిటీ అభిప్రాయపడింది. వక్ఫ్ బోర్డుల ఆధీనంలోని భూములను సక్రమంగా ఉపయోగించుకుంటే ఏటా లక్షా ఇరవై వేల కోట్ల రూపాయలు ఆదాయం వచ్చేదని అంచనా వేసింది. కానీ కొన్ని అంచనాల మేరకు ప్రస్తుత ఆదాయం ? 200 కోట్లే. వక్ఫ్ భూములను రక్షించాల్సిన ప్రభుత్వమే అన్యాక్రాంతం చేస్తోందని సచార్ కమిటీ ఆవేదన వ్యక్తం చేసింది.

వివాదాల్లో 13వేల కోట్ల ఆస్తులు..

"గుర్తు తెలియని వ్యక్తుల కబ్జాలో ఉంది" అని అధికారులే రికార్డుల్లో నమోదు చేసిన వందల కొద్దీ ఘటనలను తన నివేదికలో నమోదు చేసింది. సుమారు 58,889 వక్ఫ్ స్థలాలు ప్రస్తుతం అన్యాక్రాంతమైనట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. మరో 13వేల కోట్ల ఆస్తులు కోర్టు వివాదాల్లో చిక్కుకున్నాయి. 4.35 లక్షల ఆస్తుల గురించి సమాచారం లేదు. సచార్ కమిటీ సూచనలను కూడా సవరణ బిల్లులో పరిగణనలోకి తీసుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం గతంలోనే చెప్పింది. ఈ ఆస్తులను ముస్లింలలో ఉన్నత వర్గాలు నిర్వహిస్తున్నాయని, అందుకే వక్ఫ్ చట్టానికి సవరణలు అవసరమని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు చెప్పారు.

వివాదం ఎందుకు?

రెండేళ్లలో దేశంలోని వివిధ హైకోర్టుల్లో వక్ఫ్ ఆస్తులపై దాదాపు 120 పిటిషన్లు దాఖలయ్యాయి. దీంతో ఈ చట్టంలో సవరణలు ప్రతిపాదించారు. వక్ఫ్ చట్టానికి చేస్తున్న మార్పులపై అనేకమంది ముస్లింలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఇందులో తీవ్ర వివాదాస్పదమైన అంశం ఏంటంటే వక్ఫ్ ఆస్తుల యాజమాన్యం గురించిన నిబంధనలు. ఇది బోర్డుల ఆధీనంలోని చారిత్రక మసీదులు, దర్గాలు, శ్మశాన వాటికల మీద ప్రభావం చూపుతుందని ఆందోళన చెందుతున్నారు. వక్ఫ్ ఆస్తులు కొన్ని తరాలుగా ముస్లింల స్వాధీనంలోనే ఉన్నాయి. వాటిని వారే ఉపయోగించుకుంటున్నారు. ఈ ఆస్తుల్లో చాలా వరకు కొన్ని దశాబ్దాల కిందటివి కావడంతో వాటికి సంబంధించిన పత్రాలు అందుబాటులో లేవు. మరి కొన్నింటిని నోటి మాటగా దానం ఇచ్చారు. దీంతో చట్టపరమైన పత్రాలు అందుబాటులో లేవు. పత్రాలు లేని ఆస్తులను వక్ఫ్ బై యూజర్ ( వినియోగించుకుంటున్న వ్యక్తి) కేటగిరీ కిందకు వస్తాయని 1954 వక్ఫ్ చట్టం గుర్తించింది. ప్రస్తుత సవరణ బిల్లులో ఈ నిబంధనను తొలగిస్తున్నారు. దీంతో ఈ ఆస్తులు ఏమవుతాయనేది అగమ్యగోచరంగా మారింది.

సవరణ ప్రతిపాదనలు.. అసదుద్దీన్ ఏమంటున్నారు..

వక్ఫ్ చట్ట సవరణ బిల్లులో ఇతర మార్పులతో పాటు వక్ఫ్ ఆస్తులను బోర్డు తప్పనిసరిగా జిల్లా కలెక్టర్ల వద్ద రిజిస్టర్ చేయించాలి. వక్ఫ్ చెబుతున్న ఆస్తి వక్ఫ్దేనా కాదా అనే విషయాన్ని కలెక్టర్ ప్రభుత్వానికి నివేదిస్తారు.ఈ సవరణతో వక్ఫ్ బోర్డు అధికారాలు తగ్గిపోతాయని విమర్శకులు అంటున్నారు. ముస్లింల నుంచి భూములను లాక్కునేందుకే ఇలాంటి మార్పులు చేస్తున్నారని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆరోపిస్తున్నారు. వక్ఫ్ చట్టంలో మార్పుల్లో మరో ప్రతిపాదన ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఒక సర్వే కమిషనర్ను నియమించాలి. ఆయన వక్ఫ్ ఆస్తులను గుర్తిస్తారు. అలాగే వాటి గురించి ఒక జాబితా సిద్ధం చేస్తారు. ఆ జాబితాను రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తారు. దీనిపై ప్రభుత్వం తప్పనిసరిగా చట్టపరమైన నోటిఫికేషన్ ఇస్తుంది. జాబితాలో ఆస్తుల గురించి ఎవరూ ఏడాది పాటు సవాలు చేయకపోతే అది వక్ఫ్ బోర్డుకు చెందుతుంది. కొన్ని మార్పుల వల్ల ప్రస్తుత వక్ఫ్ ఆస్తులను అవి వక్ఫ్ ఆస్తులే అని మరోసారి నిరూపించాలి. అనేకమంది వక్ఫ్ ఆస్తుల్ని ఆక్రమించుకున్నారు. చట్ట సవరణ వల్ల వాళ్లు ఆ ఆస్తి తమదే అని నిరూపించుకునేందుకు వీరికి ఒక ఛాన్స్ లభిస్తుంది" అని ఒవైసీ వాదిస్తున్నారు.

# మళ్లీ మస్క్ నంబర్ వన్- ఆసియాలో ముకేశ్ అంబానీ టాప్- ఎక్కువ మంది బిలియనీర్లు ఉన్న దేశాలివే!




న్యూఢిల్లీ, నివాస్ న్యూస్ ప్రతినిధి ఫోర్బ్స్ సంపన్నుల జాబితా–2025లో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మరోసారి అగ్రస్థానం దక్కించుకున్నారు. రూ.28.3 లక్షల కోట్ల నికర విలువతో మస్క్ తొలిస్థానంలో నిలిచారు. టెస్లా, స్పేస్ఎక్స్, ఎక్స్ వంటి దిగ్గజ సంస్థల అధినేత ఎలాన్ మస్క్ సంపద గతేడాదితో పోలిస్తే రూ.12 లక్షల కోట్ల పైగా పెరిగింది. మస్క్ తర్వాత రూ.17.9 లక్షల కోట్ల సంపదతో ఫేస్బుక్ వ్యవస్థాపకుడు మార్క్ జుకర్బర్గ్ రెండో స్థానంలో నిలిచాడు. రూ.17.8 లక్షల కోట్ల నికర విలువతో అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ మూడో స్థానం దక్కించుకున్నారు.

నెం–1 అంబానీ

ఫోర్బ్స్ సంపన్నుల జాబితాలో భారత్ తరఫున ప్రముఖ వ్యాపారవేత్త ముకేశ్ అంబానీ రూ.7.6 లక్షల కోట్ల సంపదతో 18వ స్థానంలో ఉన్నారు. ఆసియాలో అత్యంత సంపన్నుడిగా కొనసాగుతున్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ రూ.4.6 లక్షల కోట్ల సంపదతో ఈ జాబితాలో 28వ స్థానం దక్కించుకున్నారు.

చైనాకు చెందిన జాంగ్ యిమింగ్ రూ.5.4 లక్షల కోట్ల సంపదతో ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితాలో 23వ స్థానం దక్కించుకున్నారు. అదే దేశానికి చెందిన జాంగ్ షాన్షాన్ రూ.4.7 లక్షల కోట్ల సంపదతో 26వ స్థానంలో ఉన్నారు. ప్రస్తుతం అమెరికాలో 902 మంది, చైనాలో 516 మంది, భారత్లో 205 మంది బిలియనీర్లు ఉన్నట్లు ఫోర్బ్స్ వెల్లడించింది. ఈ సారి ఫోర్బ్స్ జాబితాలో కొత్తగా 288 మంది బిలియనీర్ల పేర్లు చేరినట్లు తెలిపింది.

టాప్ 10 బిలియనీర్ దేశాలు ఇవే:

అమెరికా
మొత్తం బిలియనీర్లు: 902 (గత సంవత్సరం నుంచి 813 మంది పెరిగారు)
మొత్తం నికర విలువ: 6.8 ట్రిలియన్ డాలర్లు

చైనా
మొత్తం బిలియనీర్లు: 450 (గత సంవత్సరం నుంచి 406 మంది పెరిగారు)
మొత్తం నికర విలువ: 1.7 ట్రిలియన్ డాలర్లు

భారత్
మొత్తం బిలియనీర్లు: 205 (గత సంవత్సరం నుంచి 200 మంది పెరిగారు)
మొత్తం నికర విలువ: 941 బిలియన్ డాలర్లు

జర్మనీ
మొత్తం బిలియనీర్లు: 171 (గత సంవత్సరం నుంచి 132 మంది పెరిగారు)
మొత్తం నికర విలువ: 793 బిలియన్ డాలర్లు

రష్యా
మొత్తం బిలియనీర్లు: 140 (గత సంవత్సరం నుంచి 120 మంది పెరిగారు)
మొత్తం నికర విలువ: 580 బిలియన్ డాలర్లు

కెనడా
మొత్తం బిలియనీర్లు: 76 (గత సంవత్సరం నుంచి 67 మంది పెరిగారు)
మొత్తం నికర విలువ: 359 బిలియన్ డాలర్లు


ఇటలీ
మొత్తం బిలియనీర్లు: 74 (గత సంవత్సరం నుంచి 73 మంది పెరిగారు)
మొత్తం నికర విలువ: 339 బిలియన్ డాలర్లు

హాంకాంగ్
మొత్తం బిలియనీర్లు: 66 (గత సంవత్సరం నుంచి 67 మంది తగ్గారు)
మొత్తం నికర విలువ: 335 బిలియన్ డాలర్లు

బ్రెజిల్
మొత్తం బిలియనీర్లు: 56 (గత సంవత్సరం నుంచి 69 మంది తగ్గారు)
మొత్తం నికర విలువ: 212 బిలియన్ డాలర్లు

యునైటెడ్ కింగ్డమ్
మొత్తం బిలియనీర్లు: 55 (గత సంవత్సరం కూడా ఇంతమందే ఉన్నారు)
మొత్తం నికర విలువ: 238 బిలియన్ డాలర్లు

# సమస్యలకు నిలయాలుగా మార్కెట్ యార్డులు – పంటను దాచుకునేందుకు అన్నదాతల అగచాట్లు



అమరావతి, నివాస్ న్యూస్ ప్రతినిధి గత ప్రభుత్వ తీరు వల్ల రైతులకు అండగా ఉండాల్సిన వ్యవసాయ మార్కెట్ యార్డులు సమస్యలకు నిలయాలుగా మారాయి. రైతులు పంటను దాచుకునేందుకు గోదాములు కూడా సరిగా అందుబాటులో లేవు. ప్రస్తుతం కుటమి ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ యార్డు పాలక వర్గాన్ని నియమిస్తున్న తరుణంలో తమ సమస్యలపై దృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు.

భారతదేశ జనాభాలో అధిక శాతం మంది వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తుంటారు. వ్యవసాయం గిడ్డంగుల నిర్వహణతో ముడిపడి ఉంటుంది. వ్యవసాయ రంగంలో సాంకేతికత పెరుగుతున్న నేపథ్యంలో తక్కువ కాలంలోనే పంటలు చేతికి వస్తున్నాయి. పంటలను కాపాడుకునేందుకు గిడ్డంగులకు కూడా డిమాండ్ పెరుగుతోంది. రైతులకు ఇబ్బందులు లేకుండా ఉండాలని పంటను కాపాడుకునేందుకు ప్రభుత్వాలు గోదాముల నిర్మాణాలు చేశారు. రైతులు తమ ఉత్పత్తులు, పంటను వర్షం, ఇతర జంతువుల నుంచి రక్షించుకోవడానికి గోదాముల్లో భద్రపరుస్తారు.

కృష్ణా జిల్లాలో ఉయ్యూరు, గుడివాడ, మచిలీపట్నం రెవెన్యూ డివిజన్ల పరిధిలో మార్కెట్ యార్డుల నిర్మాణం జరిగింది. రైతులకు ఉపయోగపడే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో కృష్ణా జిల్లాలో 19 మార్కెట్ యార్డుల్లో గోదాములను నిర్మాణం చేశారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా మార్కెట్ యార్డుల ద్వారా రైతులకు సాగు కోసం అందించాల్సినవి అందించేవారు. మార్కెట్ యార్డుల పాలన కోసం పాలక మండలిని కూడా ఏర్పాటు చేసేవారు. గత ప్రభుత్వ తీరు వల్ల కృష్ణా జిల్లాలోని మార్కెట్ యార్డులు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి.

మార్కెట్ యార్డ్ కమిటీలకు ఛైర్మన్లు: కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మార్కెట్ యార్డు ఛైర్మన్ల నియామకం చేపట్టింది. వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీలకు ఛైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం మార్కెట్ యార్డ్ కమిటీ ఛైర్మన్లను ప్రకటించగా, త్వరలో డైరెక్టర్లను నియమించనున్నారు. గుడివాడ నియోజకవర్గంలోని గుడ్లవల్లేరు మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్గా పొట్లూరి రవికుమార్, పెనమలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్గా అన్నే ధన రామకోటేశ్వరరావుని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

అవనిగడ్డ నియోజకవర్గంలోని ఘంటసాల మార్కెట్ యార్డు ఛైర్ పర్సన్గా తోట కనకదుర్గను, పామర్రు నియోజకవర్గం మొవ్వ మార్కెట్ యార్డు ఛైర్మన్గా దోనేపూడి శివరామయ్యను నియమించారు.

కొత్తగా ఛైర్మన్లకు స్వాగతం పలుకుతున్న సమస్యలు: కొత్తగా వస్తున్న ఛైర్మన్లకు యార్డుల్లో సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం హయాంలో మార్కెట్ యార్డులను గాలికి వదిలేయడంతో ఉన్న సమస్యలు పరిష్కరించాలంటే కొత్త ఛైర్మన్లకు తలకుమించిన భారంగా మారనుంది. పెనమలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి కంకిపాడు గ్రామం ప్రధాన కేంద్రంగా ఉంది. కంకిపాడులోనే యార్డు నిర్మాణం చేశారు. అయితే యార్డుకు కొత్త పాలకవర్గం త్వరలో ప్రమాణ స్వీకారం చేయనుంది. ఇప్పటికే ఛైర్మన్, డైరెక్టర్ల నియామక ప్రక్రియ పూర్తయిన విషయం తెలిసిందే. గత రెండేళ్లుగా పూర్తి స్థాయి పాలకవర్గం లేకపోవడంతో ఈ యార్డులో పలు సమస్యలు తిష్ట వేశాయి.

కంకిపాడు మార్కెట్ యార్డులో ప్రధానంగా రైతుబజార్లు, చెక్ పోస్టుల్లో అక్రమ వసూళ్లు, భారీగా పెరిగిన బకాయిలు, అధ్వానంగా డొంక రహదారులు, శాశ్వత ప్రాతిపదికన కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, పశువుల సంత నిర్వహణ, యార్డ్ స్థలం బాగు చేయడం, సదస్సుల ఏర్పాటు, రాయితీపై విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల అందజేత, వ్యయసాయ యాంత్రీకరణ వంటి అంశాలపై కొత్త ఛైర్మన్లు దృష్టి సారిస్తే రైతులకు మేలు జరుగుతుంది. గత రెండేళ్లుగా కంకిపాడు, తాడిగడప రైతుబజార్లలో మామూళ్ల వసూలుతో రైతులు, కొనుగోలుదారులు నష్టపోతున్నారు. దళారులు అక్కడే ఉండడంతో ధరకు సరిపడ నాణ్యమైన కూరగాయలు అందుబాటులో ఉండడం లేదని విమర్శలు వస్తున్నాయి.

చిట్టడవిలా తయారైన కంకిపాడు మార్కెట్ యార్డు: దాన్యం సేకరణ కమిషన్, కంకిపాడు మార్కెట్ యార్డులో గత ఆరేళ్లుగా మూతపడిన మినీ పాల ప్రాజెక్ట్ అద్దె బకాయిలు మొత్తం 60 లక్షలకు పైగా ఉన్నాయి. వీటి వసూళ్లపై కొత్త పాలక వర్గం, అధికారులు శ్రద్ధ చూపాల్సి ఉంది. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో అధ్వాన స్థితిలోకి మారిన ఏఎంసీ పరిధిలోని కంకిపాడు, పెనమలూరు మండలాల్లో డొంక రహదారులను పునరుద్ధరించాలి. విశాలమైన అధునాతన గిడ్డంగి, స్థలాన్ని స్వాధీనం చేసుకోవాల్సి ఉంది. రైతులకు ఉపయోగపడేలా మరో నాలుగు గిడ్డంగుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఏఎంసీకి అదనపు ఆదాయం చేకూరే విధంగా సుమారు 10 ఎకరాల విస్తీర్ణం కలిగిన కంకిపాడు మార్కెట్ యార్డ్ చిట్టడవిలా తయారైంది.

మొక్కలు నాటి సుందరీకరణ పనులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

గత ప్రభుత్వ హయాంలో కంకిపాడు మార్కెట్ యార్డులో ఒక్క ధాన్యం గింజను కూడా దాచుకోలేదని రైతులు వాపోతున్నారు. యార్డుకు వచ్చిన రైతులకు కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదన్నారు. పంటను దాచుకునే అవకాశం లేకపోవడంతో వచ్చిన ధరకే పంటను అమ్ముకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని గుర్తు చేసుకుంటున్నారు. ప్రస్తుతం కుటమి ప్రభుత్వం అయినా తమ సమస్యలపై దృష్టి పెట్టాలని రైతులు కోరుతున్నారు.

# చంద్రబాబు మోసాలు క్లైమాక్స్కు..! జగన్ సంచలన వ్యాఖ్యలు..



అమరావతి, నివాస్ న్యూస్ ప్రతినిధి మరోసారి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుపై ఫైర్ అయ్యారు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి.. వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్సీపీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో సమావేశమైన ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చంద్రబాబు మోసాలు క్లైమాక్స్కు చేరుకుంటున్నాయి.. P–4 అనే కొత్త మోసాన్ని మొదలుపెడతాడు. సమాజంలో ఉన్న 20 శాతం పేదవాళ్ల బాగోగులకు 10 శాతం మందికి అప్పగిస్తాడంట? రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డులు ఎన్ని ఉన్నాయో చంద్రబాబుకు తెలుసా? రాష్ట్రంలో 1.61 కోట్ల కుటుంబాలు ఉంటే అందులో 1.48 కోట్ల కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డుదారులు ఉన్నారు. వీరంతా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు. రాష్ట్రంలో ఆదాయ పన్ను కట్టేవారు ఎంతమంది ఉన్నారో చంద్రబాబుకు తెలుసా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్రంలో 8.6 లక్షల మంది ఇన్కంట్యాక్స్ కడుతున్నారు. ఆయన చెప్పిన ప్రకారం.. ఈ 1.48 కోట్ల మంది కుటుంబాలను 8.6 లక్షల మందికి అప్పగించాలి కదా? ఇన్ని రకాలుగా మోసాలు చేస్తాడు చంద్రబాబు. చివరకు చంద్రబాబు మీటింగ్ల నుంచి ప్రజలు వెళ్లిపోతున్నారు. చంద్రబాబుకు అన్నీ తెలుసు.. కానీ, కావాలనే మోసం చేస్తాడు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ గురించి అడిగితే రాష్ట్రం అప్పుల పాలు అంటాడు అంటూ ఎద్దేవా చేశారు.

సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ ఎగరగొట్టడానికి అప్పులపై అబద్ధాలు చెప్తున్నాడు అని మండిపడ్డారు జగన్.. ప్రజలకు సమస్యలు వస్తే వాటి పరిష్కారంకోసం తపించే ప్రభుత్వం రావాలని ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని తెలిపారు.. మాటచెప్తే.. ఆ మాటమీద నిలబడే ప్రభుత్వంకోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు.. ఇక, మిమ్మల్ని చూస్తుంటే చాలా గర్వంగా ఉందని స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల సమావేశంలో వ్యాఖ్యానించారు.. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలని నమ్మే వ్యక్తిని.. నేను అలాగే ఉంటాను, పార్టీకూడా అలాగే ఉండాలని ప్రతిక్షణం ఆశిస్తున్నాను అన్నారు. ఉప ఎన్నికల్లో మీరు చూసిన తెగువకు, ధైర్యానికి హాట్సాఫ్.. మరో 50 చోట్ల ఎన్నికలు జరిగితే, 39 స్థానాలు వైయస్సార్సీపీ గెలిచింది.. కార్యకర్తలు తెగింపు చూపారు. తెలుగుదేశం పార్టీకి ఈ స్థానాల్లో ఎక్కడా గెలిచే నంబర్లు లేవు వారికి సంఖ్యా బలం లేనే లేదు. కానీ, భయాందోళనల మధ్య ఎన్నికలు నిర్వహించాలనుకుంది. పోలీసులతో భయపెట్టి, బెదిరించారు. ఇన్ని సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నానని చెప్పుకుంటున్న చంద్రబాబుకి బుద్ధిలేదు అని హాట్ కామెంట్లు చేశారు. వాస్తవంగా ఈ ఎన్నికలను టీడీపీ వదిలేయాలి. కానీ, అధికార అహంకారంతో ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని చూశారు. నిజం ఇది ధర్మమేనా? న్యాయమేనా? అని ప్రశ్నించారు.. చంద్రబాబు అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తోంది. ఈ 11 నెలల కాలంలో ఎక్కడా ఒక నాయకుడిలా చంద్రబాబు వ్యవహరించలేదు. ప్రజలకిచ్చిన హామీల విషయంలో మోసం చేశారు. 143 హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టారు. చంద్రబాబు పాలనలో అబద్ధాలు, మోసాలే కనిపిస్తున్నాయని దుయ్యబట్టారు.

వైయస్సార్సీపీ పాలనలో ఏదో ఒక బటన్ నొక్కేవాళ్లం.. ఏదోరూపంలో ప్రతి కుటుంబానికీ మంచి జరిగింది అన్నారు జగన్.. ఇప్పుడు ప్రజల్లోకి కార్యకర్తలను పంపే పరిస్థితి చంద్రబాబుకు లేదు. తిరుపతి మున్సిపల్ ఉప ఎన్నికల్లో జరిగిన అక్రమాలను ప్రజలంతా చూశారు. విశాఖపట్నంలో కూడా అవిశ్వాస తీర్మానం పెట్టి, అక్కడ అక్రమాలు చేస్తున్నారు. మన కార్పొరేటర్లను కాపాడుకునే ప్రయత్నం మనవాళ్లు చేశారు. 40 వ వార్డు కార్పొరేటర్ ఇంటికి వెళ్లి.. ఆయన భార్యను భయపెట్టే ప్రయత్నం పోలీసులు చేశారు. రామగిరిలో 10 ఎంపీటీసీల్లో 9కి వైయస్సార్సీపీవే. కానీ అక్కడ ఎన్నిక జరగనీయకుండా అడ్డుకుంటున్నారు. భద్రత పేరుతో పోలీసులు తీసుకెళ్లి.. దారి మళ్లించి, స్వయంగా ఎస్సై.. ఎంపీటీసీలను కిడ్నాప్చేసే పరిస్థితి. అప్పటికీ వినకపోతే, ఏకంగా మండల కార్యాలయంలో నిర్బంధించి బైండోవర్ చేశారు. అంతటితో ఆగకుండా లింగమయ్య అనే బీసీ నాయకుడ్ని చంపేశారు. ప్రతి నియోజకవర్గంలో చంద్రబాబు ఇలాంటి దారుణాలు చేయిస్తున్నారు. ప్రభుత్వం అంటే ఇలాంటి పాలన చేస్తుందా?చంద్రబాబు సొంత నియోజకవర్గంలో 16కు 16 ఎంపీటీసీలు మనవాళ్లే. ఆరుగుర్ని ప్రలోభపెట్టి.. తీసుకెళ్లిపోయాడు. 9 మంది వైయస్సార్సీపీతోనే ఉన్నారు. వారిని ఎన్నికల కేంద్రానికి వెళ్లనీయకుండా పోలీసులు, టీడీపీ వాళ్లు అడ్డుకున్నారు. కోరం లేకపోయినా.. గెలిచామని డిక్లేర్ చేయించుకున్నారని ఆరోపించారు..

రాష్ట్రానికి సీఎం, కుప్పంకు ఎమ్మెల్యే చంద్రబాబే.. అయినా సరే.. ఒక చిన్నపదవికోసం ఇన్ని దారుణాలు చేశారు అని మండిపడ్డారు జగన్.. ఈ ఎన్నికల్లో నా చెల్లెమ్మలు, నా అక్కలు మరింత గట్టిగా నిలబడ్డారు. దీనికి నేను గర్వపడుతున్నాను. ఇలాంటి ఘటనలు జరుగుతున్న పార్టీ ప్రజాప్రతినిధులు గట్టిగా నిలబడి స్ఫూర్తిని చూపించారు. వీరు చూపించిన స్ఫూర్తి చిరస్థాయిగా ఉంటుంది. కష్టకాలంలో పార్టీ పట్ల మీరు చూపించిన నిబద్ధతకు మీ జగన్ ఎప్పుడూ రుణపడి ఉంటాడు. రాబోయే రోజులు మనవి.. కళ్లు మూసుకుంటే మూడేళ్లు గడిచిపోతాయి. వైయస్సార్సీపీ అఖండ మెజార్టీతో గెలుస్తుంది. ఈసారి కార్యకర్తలకోసం కచ్చితంగా పార్టీ నిలబడుతుంది. కోవిడ్ కారణంగా నేను కార్యకర్తలకు చేయాల్సినంత చేయలేకపోవచ్చు. జగన్ 2.0 దీనికి భిన్నంగా ఉంటుంది. కార్యకర్తలకోసం గట్టిగా నిలబడతాను అని హామీ ఇచ్చారు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.

# సచివాలయాల కుదింపు!




గుంటూరు :నివాస్ న్యూస్ ప్రతినిధి గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థలో సమూల మార్పులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ నూతన మార్గదర్శకాల మేరకు అధికారులు నిర్వహించిన కసరత్తులో సచివాలయాల సంఖ్యను భారీగా కుదించాలని ప్రతిపాదించారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో రేషనలైజేషన్ పేరుతో జిల్లాలోని సచివాలయాలను సగానికి సగం తగ్గించాలని ప్రణాళిక రూపొందించారు. గుంటూరు నగర పాలకసంస్థ పరిధిలో 206 వార్డు సచివాలయాలుండగా వీటిని 106కు కుదిస్తూ అధికారులు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపారు. ఏయే వార్డులు, ఏయే ప్రాంతాలు ఫలనా సచివాలయం పరిధిలో ఉంచాలో నిర్ధారిస్తూ మ్యాపింగ్ చేశారు. పట్టణ ప్రాంతాల్లో ఒక్కో సచివాలయంలో 9 మంది ఉద్యోగులు ఉండేలా చూడాలని, మిగతా వారిని ఆయా శాఖల కార్యాలయాల్లో సర్దుబాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. జిల్లాలోని ఇతర పట్టణాలు, మండల కేంద్రాల్లో కూడా సచివాలయల సంఖ్యను దాదాపు 30 శాతం వరకు తగ్గించనున్నారు. ప్రధానంగా గుంటూరుతో పాటు అన్ని మునిసిపాలిటీల్లో దాదాపు 40 నుంచి 50 శాతం వరకు తగ్గనున్నాయి. రెవెన్యూ గ్రామానికి ఒకటి యథాతథంగా కొనసాగుతుంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 1334 గ్రామ, వార్డు సచివాలయాలు ఉన్నాయి. వీటిల్లో నాలుగేళ్ల క్రితం దాదాపు 14 వేల మంది ఉద్యోగులు నియమితులయ్యారు. వీరిలో దాదాపు నాలుగు వేల మంది వేర్వేరు ఉద్యోగాలకు వెళ్లిపోయారు. మరికొంత మంది దీర్ఘకాలిక సెలవుల్లో ఉన్నారు. గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన సచివాలయాల వ్యవస్థ ద్వారా పాలనా యంత్రాంగం ప్రజలకు బాగా చేరువైంది. గ్రామ సచివాయాల్లో 11 మంది, పట్టణ ప్రాంతాల్లో 10 మంది ఉద్యోగులను 2019లో నియమించారు. మొత్తం 35 శాఖల పరిధిలో 540 రకాల సేవలు అందిస్తున్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సచివాలయాల వ్యవస్థపై సమీక్ష చేసి పట్టణాలు, నగర ప్రాంతాల్లో 8 వేల మందికి ఒక సచివాలయం ఉండాలని, పెద్ద గ్రామాల్లో 5000 మందికి ఒక సచివాలయం ఉరడాలని ప్రతిపాదించారు. ప్రతి పంచాయతీలో సగటున ఒక సచివాలయం కొనసాగిస్తారు. మొత్తం ఎ, బి, సి కేటగిరిలో విభజించనున్నారు. ప్రతి సచివాలయంలో 9 మంది మంది ఉండేలా నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఎంత మంది ఉద్యోగులను సచివాలయాల్లో కొనసాగిస్తారు? ఎంత మందిని ఇతర శాఖల్లో సర్దుబాటు చేస్తారన్న అంశంపై ఉత్కంఠ నెలకొంది. ఇంజినీరింగ్ అసిస్టెంట్లుగా పనిచేసే వారికి కనీసం జూనియర్ ఇంజనీర్ స్థాయి హోదా ఇచ్చి వివిధ శాఖలలో ఖాళీగాఉన్న పోస్టులలో నియమించి జెఈ లేదా ఎఈ స్కేలు వర్తింప చేయాలని బీటెక్, బిఈ, ఎంటెక్ అర్హత కలిగిన వారు కోరుతున్నారు. అయితే మునిసిపాలిటీల పరిధిలో పనిచేసే శానిటరీ అసిస్టెంట్‌లు తమకు శానిటరీ ఇన్‌స్పెక్టర్లుగా నియమించాలని కోరుతున్నారు. ఇలా వారి విదార్హత ఆధారంగా ఆయా శాఖల్లో నియమించాలని కోరుతున్నారు. అంతేగాక ప్రస్తుతం ఖాళీల భర్తి కూడా చేపట్టలేదు. ఈనేపథ్యంలో ప్రభుత్వం చేసే మార్పుల వల్ల తమకు మేలు జరుగుతుందాఇబ్బందులు వస్తాయా అన్న సందేహాలు ఉద్యోగుల్లో ఏర్పడ్డాయి. గత మూడేళ్లుగా సచివాలయాల్లో ఏర్పడిన ఖాళీలను ప్రభుత్వం భర్తీ చేయడం లేదు. 11 మంది ఉండాల్సిన సచివాయాల్లో ఐదారుగురు పనిచేస్తున్నారు. దీంతో మిగతా వారిపై పనిభారం పెరిగింది. పట్టణ ప్రాంతాల్లో 10 మంది ఉండాల్సిన సచివాలయాలో ఆరేడు మంది ఉన్నారు. అదనపు విదార్హతలున్న వారు ఉన్నత చదువులు, పోటీ పరీక్షల కోసం ఇప్పటికే ఉద్యోగం వదులుకుని వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో ఖాళీలను భర్తీ చేయకుండా ఉన్న వాటిల్లోనే మార్పులు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఇందులో భాగంగా రేషనలైజేషన్ ద్వారా మల్టీపర్పస్ ఫంక్షనరీస్, టెక్నికల్ ఫంక్షనరీస్‌గా వీరిని విభజించాలనేది ప్రతిపాదన చేశారని తెలిసింది. మల్టీపర్పస్ ఫంక్షనరీస్ విభాగంలోకి విలేజ్ సెక్రటేరియట్ పరిధిలోని పంచాయతీ సెక్రటరీ, డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, గ్రామ మహిళా పోలీస్ వస్తారు. అలాగే వార్డు సెక్రటేరియట్‌లో వార్డు అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ, వార్డు ఎడ్యుకేషన్ అండ్ డాటా ప్రాసెసింగ్ సెక్రటరీ, వార్డు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సెక్రటరీ, వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శి వస్తారు. టెక్నికల్ ఫంక్షనరీస్ విభాగంలోకి గ్రామ సచివాలయం పరిధిలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, ఎఎన్ఎం, సర్వే అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, అగ్రికల్చర్ సెక్రటరీ, వెటర్నరీ సెక్రటరీ, ఎనర్జీ అసిస్టెంట్ ఉంటారు. టెక్నికల్ ఫంక్షనరీస్ విభాగంలో వార్డు సచివాలయంలో వార్డు రెవెన్యూ సెక్రటరీ, వార్డు హెల్త్ సెక్రటరీ, వార్డు ప్లానింగ్ సెక్రటరీ, వార్డు ఎమినిటీస్ సెక్రటరీ, వార్డ్ శానిటేషన్ సెక్రటరీ, వార్డు ఎనర్జీ సెక్రటరీ వస్తారు. ఈవిధంగా జనాభా ప్రాతిపదికన కూడా మార్పులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# ఈనెల 5వ తేదీన బింగినపల్లిలో మెగా మెడికల్ ఉచిత వైద్య శిబిరం.

## టిడిపి సీనియర్ నాయకుడు పులి వీరప్రసాద్ యాదవ్.



సింగరాయకొండ. నివాస్ న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 2 ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం బింగినపల్లి గ్రామపంచాయతీ పరిధిలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న శివాలయం ప్రక్కన విష్ణాలయం ప్రాంగణంలో ఈనెల ఐదవ తేదీన ఉచిత మెగా మెడికల్ వైద్య శిబిరం నిర్వహించబోతున్నట్లు బుధవారం నాడు ప్రకాశం జిల్లా కొండపి వ్యవసాయ శాఖ మార్కెటింగ్ యాడ్ మాజీ వైస్ చైర్మన్ టిడిపి సీనియర్ నాయకుడు పులి వీరప్రసాద్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బింగినపల్లి గ్రామంలో ఈనెల 5వ తేదీన ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించబోతున్నట్లు ఆయన అన్నారు ఈ కార్యక్రమానికి విజయవాడ హైదరాబాదు గుంటూరు జిల్లాల నుంచి జిల్లాల వైద్య నిపుణులు ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొనబోతున్నట్లు పులి వీరప్రసాద్ యాదవ్ తెలిపారు అంతేకాకుండా రాష్ట్ర పర్యాటక శాఖ చైర్మన్ టిడిపి సీనియర్ నాయకుడు డాక్టర్ నూకసాని బాలాజీ యాదవ్ అదేవిధంగా స్థానికుడు వైద్యుడు ఆంకాలజిస్ట్ డాక్టర్ నూకసాని సుబ్బారావు యాదవ్ ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా వారి ఆధ్వర్యంలో నిర్వహించబోతున్నట్లు పులి వీరప్రసాద్ యాదవ్ తెలిపారు ఒక్క బింగినపల్లి గ్రామపంచాయతీ ప్రజలే కాకుండా సింగరాయకొండ మండలం పరిధిలోని 10 గ్రామ పంచాయతీలలో ఉండే ప్రజలు ఈనెల 5వ తేదీన బింగినపల్లి గ్రామంలో మెగా వైద్య శిబిరంలో పాల్గొని వారి వారి ఆరోగ్య రీత్యా విషయాలపై సంబంధిత వైద్యులతో మాట్లాడి వారికి మెరుగైన వైద్యం అందించే విధంగా అలాగే వైద్యంతో పాటు ఆపరేషన్లు మెడిసిన్ ఉచితముగా పంపిణీ చేయనట్లు పులి వీర ప్రసాద్ యాదవ్ ప్రజలకు తెలియజేస్తున్నారు అదేవిధంగా కనివిని ఎరుగని రీతిలో బింగినపల్లి గ్రామంలో ఈ మెగా మెడికల్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడమే కాకుండా ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు రోగులకు ఉచితంగా భోజన వసతి కూడా కల్పించడం జరుగుతుందని పులి వీరప్రసాద్ యాదవ్ ప్రజలకు తెలియజేస్తున్నారు ఈ మెగా మెడికల్ ఉచిత వైద్య శిబిరం ఈనెల 5వ తేదీన బింగినపల్లి గ్రామంలో నిర్వహించబోయే ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ ఈ వైద్య శిబిరంలో పాల్గొని వారి వారి ఆరోగ్య విషయాలపై సంబంధిత వైద్యులతో మాట్లాడి ఉచితంగా మెడిసిన్ ఆపరేషన్లు ఉచితముగా చేయనున్నట్లు పులి వీర ప్రసాద్ యాదవ్ తెలిపారు ఏది ఏమైనప్పటికీ ఈ మెగా మెడికల్ వైద్య శిబిరానికి వైద్యశాస్త్రానికి పితామహులు చెరకులు అయినటువంటి వైద్యులు ఈ మెగా వైద్య శిబిరంలో సుమారు 11 మంది డాక్టర్లకు పైగానే ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నట్లు టిడిపి సీనియర్ నాయకుడు కొండపి వ్యవసాయ శాఖ మార్కెటింగ్ యాడ్ మాజీ వైస్ చైర్మన్ పులి వీర ప్రసాద్ యాదవ్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు ఈ మెగా ఉచిత మెడికల్ క్యాంపుకు ప్రతి ఒక్కరు ఆహ్వానితులేని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు


## భవన నిర్మాణ వ్యర్థాలు లేకుండా చర్యలు చేపట్టండి

తిరుపతి :నివాస్ న్యూస్ ప్రతినిధి నగరంలో ఎక్కడా భవన నిర్మాణ వ్యర్థాలు, చెత్త కుప్పలు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం నగరంలోని గ్రీన్ పార్క్ అపార్ట్మెంట్, డి.ఆర్.మహల్ రోడ్డు, హరేరామ హరే కృష్ణ మార్గం, న్యూ బాలాజి కాలనీలోని ట్రాన్స్ఫర్ స్టేషన్, అన్నా క్యాంటీన్ ను అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని పలు చోట్ల భవన నిర్మాణ వ్యర్థాలు ఉంటున్నాయని వాటిని వెంటనే శుభ్రం చేయించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. రాత్రి సమయాల్లో స్వీపింగ్, చెత్త కుప్పల తొలగింపు ప్రతి రోజూ చేయాలని అన్నారు. గ్రీన్ పార్క్ అపార్ట్మెంట్ వద్ద ఏర్పాటు చేసిన చెత్త నిర్వహణ పాయింట్ లాగే అపార్ట్మెంట్ ల వద్ద చేసేలా చూడాలని, ఇస్కాన్ వంటశాల వద్ద తడి చెత్త తో గ్యాస్ ఉత్పత్తి చేస్తున్న విధంగా హోటల్స్ వారు చేసుకునేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అన్నా క్యాంటీన్ ను శుభ్రంగా ఉంచుకోవాలని, సరైన వేళల్లో ఆహార పదార్థాలు అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు మహేష్, రమణ, మధుబాబు, ఏసిపి బాలాజి, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

## స్మార్ట్ మీటర్ల బిగింపును తిప్పి కొట్టాలి : సిపిఎం నేత శీలం నారాయణరావు

చల్లపల్లి (కృష్ణా) నివాస్ న్యూస్ ప్రతినిధి ప్రజలపై భారం వేసేలా స్మార్ట్ మీటర్లు బిగించేందుకు ప్రభుత్వం సిద్ధపడిందని, స్మార్ట్ మీటర్ల బిగింపును తిప్పి కొట్టాలని సిపిఎం పార్టీ కృష్ణాజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శీలం నారాయణరావు ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక గుంటూరు బాపనయ్య శ్రామిక భవనంలో బుధవారం పార్టీ నేతలతో కలిసి గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆదానితో చేసుకున్న సెకీ విద్యుత్ ఒప్పందం వల్ల ప్రజలపై మోయలేని భారం పడుతుందని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లు పగల కొట్టండి అని పిలుపునిచ్చిన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వచ్చిన తర్వాత మాట మార్చారని విమర్శించారు. ప్రతి ఇంటికి స్మార్ట్ మీటర్లు బిగించడానికి నేటి ప్రభుత్వ రంగం సిద్ధం చేయటం దుర్మార్గం అన్నారు. ప్రశ్నించడానికి రాజకీయాలలోకి వచ్చే నన్న పవన్ కళ్యాణ్ నోరు మెదకపోవటం పై ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ అవినీతికర సెకీ ఒప్పందని రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల విధానం తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరారు. లేని పక్షంలో మరో విద్యుత్ ఉద్యమానికి నాంది పలుకుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## టాప్ తీసేస్తూ ఫొటోకు ఫోజులిచ్చిన పాయల్



పాయల్ రాజ్ పుత్.. ఈ పేరు వింటే చాలు కుర్రకారు గుండెల్లో హీటు పడుతుంది. ఆర్ఎక్స్ 100 చిత్రంతో తెలుగు సినీ ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత కూడా పలు సినిమాల్లో నటించి మెప్పించింది. కానీ అనుకున్న స్థాయిలో హిట్టు కొట్టలేకపోయింది. 2017లో పంజాబీ చిత్రం చన్నా మెరెయాతో సినీ రంగంలో అడుగుపెట్టిన ఈ హాట్ బ్యూటీ సోషల్ మీడియా వేదికల్లో చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన సినిమాలకు సంబంధించిన విషయాలతో పాటు తన హాట్ హాట్ ఫొటోలను నెట్టింట పెడుతుంటుంది. తాజాగా ఇన్ స్టా వేదికగా ఓ ఫొటో షేర్ చేసింది. అందులో పాయల్ రాజ్ పుత్.. తన టాప్ ను విప్పేస్తూ పొటోకు ఫోజులు ఇచ్చింది. అందులో వైట్ కలర్ నెట్టెడ్ టాప్ ఉండగా.. లోపల బ్రా ఉంది. జీన్స్ విత్ బ్రాలో తన ఎద అందాలను పైకెత్తి మరీ చూపిస్తోందీ క్యూట్ బ్యూటీ. సైడ్ లుక్ లో గట్టిగా నవ్వుతూ తల పైకెత్తి... టాప్ విప్పేస్తూ... అందాలు ఆరబోసింది. ఈ ఫొటో చూసిన అభిమానులు పెద్ద ఎత్తున కామెంట్లు చేస్తున్నారు. ఫొటో షేర్ చేసిన అరగంట లోపే వేలల్లో లైకులు వందల్లో కామెంట్లు వచ్చాయి. పాయల్ రాజ్ పుత్ కు ఒక్క ఇన్ స్టాలోనే 4.1 మిలియన్ల ఫాలోవర్లు ఉన్నారు. ఇప్పటి వరకు ఈ హాట్ బ్యూటీ 2 వేల 570 పోస్టులను షేర్ చేసింది.

## డబుల్ హ్యాట్రిక్ ఒక్క అడుగు దూరంలో నాని!



దీంతో నాని నిర్మాతగా డబుల్ హ్యాట్రిక్ నమోదు చేయడానికి ఒక్క అడుగు దూరంలో ఉన్నాడు. నిర్మాతగా నేచురల్ స్టార్ నాని సక్సెస్ గురించి చెప్పాల్సిన పనిలేదు. వాల్ పోస్టర్ సంస్థ ను స్థాపించినప్పటి నుంచి నేటి వరకూ ఒక్క ఫ్లాప్ కూడా చూడలేదు. తొలిసారి డీఫర్ దోపీడి సినిమాకు నాని నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టాడు. ఆ సినిమాకు సమర్పకుడిగా వ్యవహరించాడు. ఆ సినిమా మంచి విజయం సాధించింది. అటుపై ఐదేళ్ల గ్యాప్ అనంతరం వాల్ పోస్టర్ పై అ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మించాడు కంటెంట్ బేస్డ్ చిత్రానికి మంచి పేరొచ్చింది. కమర్శియల్ గా భారీ లాభాలు తీసుకురాలేదని గానీ నిర్మాతగా మాత్రం నానికి ఎనలేని గుర్తింపును తీసుకొచ్చింది. అదే సినిమాతో ప్రశాంత్ వర్మ అనే ట్యాలెంట్ కుర్రాడు బయటకు రాగలిగాడు. అటుపై హిట్ ది ఫస్ట్ కేసు అంటే బ్లాక్ బస్టర్ అందుకు న్నాడు. వాల్ పోస్టర్ సంస్తకు ఈ సినిమా మంచి లాభాలు తెచ్చి పెట్టింది. దీంతో ఆ ప్రాంచైజీని కొనసాగించి ఓ బ్రాండ్ లా మార్చేసాడు. మూడేళ్ల క్రితం రిలీజ్ అయిన హిట్ ది సెకెండ్ కేస్ కూడా మంచి విజయం సాధించడంతో భారీ లాభా లొచ్చాయి. ఇటీవల రిలీజ్ అయిన కోర్టు కూడా భారీ విజయం సాధించింది. వాల్ పోస్టర్ సంస్థలో ఇదే భారీ వసూళ్లు సాధించిన తొలి చిత్రంగా రికార్డు కూడా సృష్టించింది. ప్రస్తుతం నాని హిట్ థర్డ్ కేసు లో హీరోగా నటిస్తూనే నిర్మాతగానూ పని చేస్తున్నాడు. దీంతో నాని నిర్మాతగా డబుల్ హ్యాట్రిక్ నమోదు చేయడానికి ఒక్క అడుగు దూరంలో ఉన్నాడు. హిట్ ది థర్డ్ కేస్ కూడా విజయం సాధిస్తే నిర్మాతగా నాని ఖాతాలో డబుల్ హ్యాట్రిక్ నమోదవుతుంది. హీరోగా సక్సెస్ ఫుల్ కెరీర్ ని చూస్తోన్న నాని ఖాతాలో ఇదో కొత్త రికార్డు అవుతుంది. మీడియం రేంజ్ హీరోల్లో ఇలాంటి అటెంప్ట్ లు ఎవరూ చేయలేదు. స్టార్ హీరోల్లో కూడా ఇలా సక్సెస్ అయింది ఎవరూ లేరు. ఆ రకంగా నేచురల్ స్టార్ ఈ సినిమాల మధ్యలోనే మీట్ క్యూట్ సిరీస్ ను కూడా నిర్మించాడు. అయితే అది ఓటీటీ రిలీజ్ గానే పరిగణించాలి.

## సగం వయసు హీరోయిన్‌తో.. భుజం తడుముకున్న హీరో!



సికందర్ స్టార్లు సల్మాన్– రష్మిక జంట మధ్య వయసు తేడా గురించి చాలా చర్చ సాగుతోంది. సికందర్ స్టార్లు సల్మాన్– రష్మిక జంట మధ్య వయసు తేడా గురించి చాలా చర్చ సాగుతోంది. సల్మాన్ వయసు 59 సంవత్సరాలు.. రష్మిక వయసు 28 సంవత్సరాలు.. సగం కంటే ఎక్కువ వయసు తేడా ఉంది. పరిశ్రమలో ప్రస్తుతం ఇది చర్చనీయాంశమైంది. అయితే దీనిని విశ్వనటుడు కమల్ హాసన్ తోసి పుచ్చారు. హీరోయిన్‌కి ఎటువంటి సమస్య లేకపోతే.. హీరోయిన్ తల్లి లేదా తండ్రికి ఎటువంటి సమస్య లేకపోతే, మీకు ఏంటి సమస్య? ఆమె (రష్మిక) వివాహం చేసుకుని ఒక కుమార్తెను కన్నప్పుడు, ఆమె పెద్ద స్టార్ అయినప్పుడు, మేము కూడా (కలిసి) పని చేస్తాము. మేము తప్పనిసరిగా ఆమె తల్లి అనుమతి పొందుతాము.. అని అన్నారు. 60లు 70లలో ఉన్న మన సూపర్‌స్టార్‌లను రెగ్యులర్‌గా అడిగే ప్రశ్న కమల్ హాసన్ కి ఎదురైంది. కమల్ హాసన్ ని చాలా కాలం క్రితమే జాతీయ మీడియా వయసు వ్యత్యాసం గురించి ప్రశ్నించింది. నిజానికి 50 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న నటులు దక్షిణాది సినిమాల్లో హీరోగా కొనసాగుతున్నారా? అని ప్రశ్నించగా, హాలీవుడ్ స్టార్ల వయసు గురించి ప్రస్థావించారు. క్లింట్ ఈస్ట్‌వుడ్, చార్లెస్ బ్రాన్సన్, క్యారీ గ్రాంట్, అమితాబ్ బచ్చన్ లను ఉదాహరణలుగా చూపించారు. నిజానికి దిలీప్ (కుమార్) సాబ్ తన 40ల మధ్యలో ఉన్నప్పుడు రామ్ ఔర్ శ్యామ్ పాత్రను పోషించారు. కాబట్టి మనం ప్రయాణించగలిగినంత వరకు వెళ్లాలి! అని కమల్ హాసన్ అన్నారు. నేను చేయగలిగేది 50లలో ఉన్నప్పుడు కాలేజ్ విద్యార్థి పాత్రను పోషించనని అన్నారు. ఒక్క అడుగు దూరంలో నాని! సగం వయసున్న హీరోయిన్లతో ప్రేమలో పడితే ఎలా? అని ప్రశ్నించగా, నిజ జీవితంలోను నేను ఇలా చేయగలను. అది అంత కష్టం కాదు. కళ జీవితాన్ని అనుకరిస్తుంటే అది చాలా సాధ్యమే. ఒనాసిస్ (నటుడు) తన వయసులో సగం ఉన్న అమ్మాయిని వివాహం చేసుకోలేదా? అని ప్రశ్నించారు. తనకు 60 వచ్చినా తన పాత్రలు వయసుకు తగ్గట్టే తీర్చిదిద్దారని తెలిపారు. చాలా చిన్నవాడిగా నటించడం లేదని, చిన్న వయసు నటీమణులతో నటించడానికి అభ్యంతరం లేదని అన్నారు.

నివాస్ న్యూస్ సినిమా



## ఎద సోకులతో కాక పుట్టిస్తున్న కేతిక